THE ANDHRA PATRIKA MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0 లు, ప్యాకింగ్ పోస్టేజి రూ 1-5-0
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవము ద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M, 1118 సంపుటం 38 సంచిక 64 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO మంగళవారం 5-6-1951 వెల 1 అణా

'రాజ్యాంగపరిషత్తు స్థాపనలో కాశ్మీర్ సంకల్పం అప్రతిహతం

అరాచకచర్యలు సాగిస్తున్న వర్గాలకు నేపాల్ హెచ్చరిక

ప్రభుత్వోద్యోగులురాజకీయాలజోలికిపోరాదనిఆదేశం

ఖట్మాండూ, జూన్ 3 నేపాలులో అరాచకచర్యలు సాగిస్తున్నవారికి ప్రభుత్వం ఈవేళతీవ్రమైన హెచ్చరికచేసింది, ప్రజల్లో ఒక వర్గానికీ, యింకోవర్గానికీ మధ్య వైషమ్యాలు ప్రజ్వలింపజేసి జాతి ఐక్యతను విచ్ఛేదం చేయటానికీ, పొరుగునవున్న మిత్రరాజ్యాలతో నేపాలు సంబంధాలను విషమింపజేయటానికీ కొన్ని వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చిందనీ, వీరి యీ చర్యలుప్రభుత్వం ఇక యెంతమాత్రమూ సహించబోదనీ నేపాలుప్రభుత్వం ఈవేళ ఒక ప్రకటనలో వుద్ఘాటించింది

ప్రభుత్వోద్యోగులు రాజకీయాలతో యద్విధమైన జోక్యమూ పెట్టుకోకూడదనీ, ప్రభుత్వం జారీచేసేవుత్తరువులను వారు శిరసావహించి అతుకాలా అమలుజరపాలనీ, ప్రభుత్వం తీవ్రంగా కాంక్షించింది

దేశంలో శాంతిభద్రతల, వ్యవహారాలు కనిపెడుతూవుండటానికి నేపాలు మంత్రివర్గం మే 30 వ తేదీన 4 గురు మంత్రులతో కూడిన ఒక ప్రత్యేకకమిటీని నియమించింది, ఈ కమిటీలో ప్రధానమంత్రి మోహన్ షంషేర్, హోంశాఖమంత్రి కీర్తి నిధిబిష్టాలు రక్షణశాఖామంత్రి బాబర్ షంషేర్, ఆర్థికశాఖామంత్రి సువర్ణషంషేర్‌లు సభ్యులుగా వున్నారు పైకెప్పిన కమిటీయే ప్రభుత్వం

(3-వ పేజీ చూడుడు)

పరానిస్థాన్ సరిహద్దులు

ఫక్తూన్‌సభ తీర్మానం

కలకత్తా, జూన్ 3 సరిహద్దురాష్ట్రములు, బెలూచిస్థాను, గిల్గిట్, చిత్రాల్, డ్యూరాండ్రూ గీతలు యిరుప్రక్కలనున్న కొండతెగల ప్రదేశాలు, ఇవన్నీ చేరి స్వతంత్ర ఫక్తూచిస్థాన్ రాజ్యముగా ఏర్పడవలెనని కోరుచు కలకత్తాలో జరిగిన అఖిలభారత ఫక్తూను మహాసభలో తీర్మానింపబడెను ఈ సభ 2 దినములు జరిగి నేటి సాయంకాలము ముగిసెను ఫక్తూనులపై పాకిస్తాను ప్రభుత్వము అక్రమ దండయాత్రలను సాగించుచున్నదనియు, ఈవ్యగ్రదేశ్యలను నివారించని యెడల మధ్యప్రాచ్యమునందు శాంతి ఏర్పడదనియు, ఈప్రాంతములోకూడా కొరియావంటి యుద్ధరంగమేర్పడ గలదనియు యీ సభలో అభిప్రాయములు వెల్లడింపబడెను హిందూమహాసభ నాయకులైన అశుతోష్ లాహిరీ గారు పోషలిస్టునాయకులు భాలా మంది యును ఈ సభకు హాజరై ఆ తీర్మానమును బలపరుస్తూ మాట్లాడిరి

మధ్యప్రాచ్యదేశములలో పాకిస్తాను ప్రభుత్వము చేయుచున్న ప్రచారమును ప్రతిఘటించుటకై ఒక రాయబారవర్గమును ఫక్తూనుల తరుపున పంపవలెనని కేంద్రఫక్తూను ఇర్గాయ సందు సంఘాధ్యక్షుని కోరుచు యీసభలో తీర్మానింపబడెను మాతృదేశము కొరకై కష్టములు కోర్చి పోరాడుచున్న ఫక్తూను సోదర సోదరీమణుల నభినందించుచు వారి యాధ్యమమునకు భారతదేశములోని ఫక్తూనుల సంపూర్ణ సహకారమును వాగ్దానమునుచేస్తూ తీర్మానముచేయబడెను

ఢిల్లీ రేడియోలో ఆఫ్‌ఘన్ రాయబారి ప్రసంగం

ఇండియా ప్రభుత్వానికి పాకిస్థాను అధిక్షేపణ

కరాచీ, జూన్ 3 ఢిల్లీలోఉన్న ఆఫ్ఘను ప్రభుత్వ రాయబారి సర్దారు నజాబుల్లాఖాను ఢిల్లీ రేడియోలో మే 27వ తేదీని ప్రసంగిస్తూ పాకిస్థానులోని ఫక్తూను సోదరుల స్థితి చాలా విచారకరంగాను, దారుణంగాను ఉన్నదని ప్రస్తావించెను పాకిస్థాను ప్రభుత్వమును నిందిస్తూ ఇండియా రేడియోలో పరాయి దేశపు రాయబారియైన ఆఫ్ఘను రాయబారిని [illegible] నివ్వడం అంతర్జాతీయ న్యాయధర్మ[illegible], రాయబారుల మర్యాదలకును విరుద్ధ[illegible]న్నదని గర్హిస్తూ పాకిస్థాను ప్రభుత్వం [illegible] అధిక్షేపణను ఇండియా గవర్నమెంటుకు తెలియజేసెను

జాతీయ మహాసభ తీర్మానం

'మండలి తీర్మానంలో పాశ్చాత్యరాజ్యాల స్వార్థధోరణి ప్రతిబింబిస్తున్నది'

శ్రీనగర్, జూన్ 3 సంస్థానం యొక్క భవిష్యత్తును తేల్చేనిమిత్తం రాజ్యాంగ పరిషత్తును సమావేశపరచడంవల్ల తన కృతనిశ్చయాన్ని పునరుద్ఘాటిస్తూ కాశ్మీర్ జాతీయ మహాసభ నేడొకతీర్మానాన్ని ఆమోదించింది

ఈ మహాసభకు కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా అధ్యక్షత వహించారు సభకు దాదాపు 50 వేలమంది ప్రతినిధులు సంస్థానం అంతటినుండి హాజరైనారు వయోజన ఓటింగు విధానం ప్రాతిపదికగా కాశ్మీర్ ప్రభుత్వం రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు జరుపబోతున్నది అందుకు జరగవలసిన ప్రయత్నాలన్నీ పూర్తి అయినాయి అని షేక్ అబ్దుల్లా ఈ సభలో వెల్లడిచేసారు

భారత ప్రధాని పండిత నెహ్రూ గూడా ఈ సభకు హాజరైనారు ఆయన వేదికపై ఉపవిష్టులై వున్నారు

కాశ్మీర్ జాతీయమహాసభ అంగీకరించిన రాజకీయ తీర్మానం అతి దీర్ఘమైంది అందులో

(3-వ పేజీ చూడుడు)

నియోజకస్థానాల సవరణకు అభ్యర్థన

—(o)—

పార్లమెంటులో వివిధ రాష్ట్రాల ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, జూన్ 4: అస్సాం ఒరిస్సా బీహార్, పశ్చిమ బెంగాల్, పాటియాలా తూర్పుపంజాబ్ సంస్థాన సమాఖ్య, రాజస్థాన్ తిరువాన్కూర్, కొచిన్ కేంద్రపాలిత రాష్ట్రాలలో పార్లమెంటుకూ, స్థానిక శాసనసభలకూ ప్రతిపాదించబడిన నియోజకస్థానాలను సవరించవలెనని నేడు పార్లమెంటులోఅనేక తీర్మానాలు ప్రతిపాదించబడినవి మిగిలిన రాష్ట్రాల నియోజక స్థానాల సవరణలపై ఈవారంలోనే ప్రతిపాదనలు చేయబడతవి

నియోజక స్థానాలను నిర్ణయిస్తూ రివిజన్ బిల్ అధ్యక్షుడు చేసిన ఉత్తరువు మే 16 వ తేదీన పార్లమెంటుకు ప్రతిపాదించబడినది.

బొంబాయి వెండి బంగారు మార్కెట్

బొంబాయి, జూన్ 4: నేటి ముఖ్యాన్నం 2 కంటికు బొంబాయి వెండి బంగారుమార్కెటు ధరలు ఈ విధంగా ఉన్నవి వెండి (100 తు) రు. 202-6-0, బంగారం (తు 1 కి) రు. 116 2-0; నవర్సు 1 కి రు 79-8-0.

కొరియాయుద్ధ విరమణకై అవకాశపరిశీలన

వాషింగ్టన్‌లోని బ్రిటిష్ రాయబారికి విదేశాంగమంత్రి హెర్బర్ట్ మారిసన్ వర్తమానం,

వాషింగ్టన్, జూన్ 3 కొరియా యుద్ధం అంతంచేయడానికి ఒడంబడికకుదుర్చుకునే ప్రయత్నంలో, ప్రస్తుత యుద్ధపరిస్థితిపై మిత్రదేశాలతో సంప్రతింపులుజరిపే అవకాశాలను పరిశీలించవలసినదని బ్రిటిష్‌విదేశాంగమంత్రి హెర్బర్ట్ మారిసన్ ఇక్కడి బ్రిటిష్ రాయబార కార్యాలయానికి సూచించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది

కొరియా యుద్ధంలో పాల్గొంటున్న 14 దేశాల ప్రతినిధులు వారం వారం విదేశాంగశాఖ కార్యాలయంలో జరిపే సమావేశంలో ప్రస్తుత పరిస్థితిని పునర్విమర్శించడానికి ప్రయత్నాలు జరుగుతాయని రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు వసంతకాలంలో చైనా సైన్యాలు ప్రారంభించిన దాడి సంపూర్ణంగా భగ్నమైన ఈ సమయంలో అట్టి పరిశీలనవల్ల ప్రయోజనం చేకూరగలదని కొందరు చెబుతున్నారు

అయితే, మిత్రదేశాలతో ఒడంబడిక కుదుర్చుకోవడానికి చైనా కమ్యూనిస్టులు అంగీకరించే నూతన లేమీలేవు పైగా వచ్చే ఏడాదికూడా కొరియాలో యుద్ధం సాగించాలనే పెకింగు ప్రభుత్వం తలుస్తున్నట్లు పెకింగు రేడియో ఇటీవల చేసిన ప్రకటనవల్ల స్పష్టమౌతున్నది కొరియాలో పోరాడుతున్న సైన్యాలకు యుద్ధ పరికరాలు కొని సరఫరా చేయడానికిగాను విరాళాలు సేకరించవలసినదని పెకింగు రేడియో కమ్యూనిస్టు సైన్యాప్రజలను అభ్యర్థించినది 1952 జనవరిలో ఈ ఉద్యమం ఎంతవరకు సఫలమైనది పరిశీలించడం జరుగుతుందనికూడా ఆ రేడియో ప్రకటించినది

ఈ ఏడాది గ్రామాలలో మరో 2 వేల పోస్టాఫీసులు

సైనిటాల్ జూన్ 3: నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో గ్రామ ప్రాంతాలలో అదనంగా మరో 2000 పోస్టాఫీసులు ఏర్పాటు చెయ్యాలని భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది గడచిన 8 ఏళ్లలో గ్రామసీమల్లో 11 వేల పోస్టాఫీసులు నెలకొల్పబడ్డాయి

కొరియా యుద్ధ పరిస్థితి

తన ప్రకటనపై జనరల్ వాన్ ఫ్లీట్ వ్యాఖ్య

అష్టమ సైన్య కేంద్రకార్యాలయం (కొరియా), జూన్ 8 "కొరియాలో కమ్యూనిస్టు సైన్యాలను వెన్నంటి తరిమే కార్యక్రమం సమాప్తమైన"దంటూ అమెరికా అష్టమ సైన్యాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ మాథ్యూ బి. రిడ్జ్‌వే నిన్న ప్రకటించారు ఆయన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ పత్రికలు చేసిన ప్రకటనలు సమితిబలాలకు ఆందోళన కలిగించినవి

పత్రికల వ్యాఖ్యానాలకు సమాధానంగా జనరల్ వాన్‌ఫ్లీట్ ఈరోజున ఇలా ప్రకటించారు:- "రాజకీయ అవసరాల దృష్ట్యా సేనావిధంగా ప్రకటించలేదు కేవలం యుద్ధరంగంలోని పరిస్థితి ఆధారంగా నేనట్టి ప్రకటన చేశాను. అవసరమైతే కమ్యూనిస్టులపై ఇకముందుకూడా ఎదురు దాడులుజరపగలమని నేనా ప్రకటనలో స్పష్టంచేశాను యుద్ధ లక్ష్యాల సాధనకుగాను అవసరమైతే, ప్రయోజన కరమైన సందర్భాలలో తిరిగి దాడి సాగించమని నేను చెప్పాను

"సమితిబలాలు చుట్టుముట్టి, హతమార్చడానికి వీలులేనంత దూరంవరకు కమ్యూనిస్టు సైన్యాలు తిరోగమించిన కారణం చేత, వాటిని వెన్నంటి తిరిగే కార్యక్రమం సమాప్తమైంది"

'హక్కులకుభంగంలేకుండా పర్షియాతో సంప్రదింపులకునూనెకంపెనీసంసిద్ధత'

ఆర్థికమంత్రికి ప్రత్యేక సందేశం

లండన్, జూన్ 3 న్యాయబద్ధమయిన తనహక్కులకు భంగం కలుగని పద్ధతిలో తన ప్రతినిధులను పర్షియాప్రభుత్వంతో సమగ్ర సంప్రదింపులను జరపటానికి పంపుతున్నానని ఆంగ్లో ఇరానియన్ కంపెనీ నేడు పర్షియాప్రభుత్వానికి తెలియజేసినది కంపెనీ ముఖ్య ప్రతినిధి సెడాన్ ఈ విషయాన్ని తెలుపుతున్న ఒక నివేదికను పర్షియా ఆర్థికమంత్రి మహమ్మద్ అలీవరస్తేకి అందజేశారు

నిందటి బుధవారంనాడు పర్షియా ఆర్థికమంత్రి నూనె కంపెనీ ప్రతినిధికి అందజేసిన సందేశానికి ఇది జవాబు పర్షియా ప్రభుత్వం దగ్గరకు నీలయినంతత్వరలో ప్రతినిధులను పంపనున్నామనీ, అయితే, నూనె జాతీయకరణ శాసనం అమలును గురించి అయిదు రోజుల వ్యవధిలో ప్రతిపాదనలు చేయటం సాధ్యంకాదనీ కంపెనీ అందులో తెలియజేసినది తాము సంప్రదింపులద్వారా పరిష్కారం చేసుకోవటానికి సిద్ధంగా ఉన్నామనీ, ముఖాముఖిగా సంప్రదింపులు జరపటం వల్ల ప్రయోజనం ఉండవచ్చును గనుక, తమ హక్కులకు భంగం కలగని పద్ధతిలో, ప్రతినిధులను పంపుతున్నామనీ ఆ కంపెనీ వెల్లడించినది

టెహరాన్‌లోని బ్రిటిష్‌వర్గాలు ఈసందేశంమీద వ్యాఖ్యానించటం లేదుగాని పర్షియా వర్గాలుమటుకు 'బ్రిటిష్ పెట్టుబడిగెలచ్చినదనీ నేటి ఉదయంతో సమస్యపరిష్కారం అయిపోయినట్లేనని చెపుతున్నారు

బ్రిటిష్ ప్రభుత్వ ఆమోదం

బ్రిటిష్ రాయబారి షెపర్డ్ నేడు ప్రధాని మొసాదిక్‌ను కలుసుకుని ఆంగ్లో ఇరానియన్ కంపెనీ నిర్ణయాన్ని బ్రిటిష్ ప్రభుత్వంకూడా ఆమోదించినట్లు తెలియజేశారు ఈ సంఘటన పర్షియన్లను మరీ సంతృప్తిపరచినది ఎన్నో నెలలకు తర్వాత, పర్షియా బ్రిటన్‌ల మధ్య విభేదాలు సన్నగిల్లినవని నేడు చెపుతున్నారు

బ్రిటిష్ రాయబారి షెపర్డ్ నేడు స్వయంగా కోరి ప్రధాని మొసాదిక్‌ను కలుసుకున్నారు బ్రిటిష్ రాయబారికీ, నూనెకంపెనీ ప్రతినిధికీ పర్షియన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరపవలసినదని లండన్ నుంచి కొత్త ఉత్తరువులు వచ్చినట్లు తెలుస్తున్నది ప్రధానిని కలుసుకు నేముందు బ్రిటిష్ రాయబారి పర్షియన్ రాజానుకూడా కలుసుకున్నారు.

ఆంగ్లో ఇరానియన్ కంపెనీ పంపిన సందేశంవల్ల, కంపెనీ ఆస్తిపాస్తులనూ, వ్యాపారాన్నీ పర్షియా స్వాధీన పరచుకోవటానికి కంపెనీ అంగీకరించినట్లుగా పర్షియా ప్రభావసన్నిహితవర్గాలు భావిస్తున్నారు

ప్రధాని మొసాదిక్ అభిప్రాయం

నూనె సమస్య పరిష్కారమై నట్లే నని ప్రధాని మొసాదిక్ భావిస్తున్నట్లు ప్రముఖ పర్షియన్ పత్రిక 'ఇతలాత్' నేడు ప్రకటించినది ప్రధాని నేడు పాలకవర్గసభ్యులతో ఆయనతో ప్రస్తుత పరిస్థితులన్నిటినీ చర్చించారనీ, ట్రూమన్ పంపేదానికి జవాబుపంపే విషయమై కూడా చర్చించి ఉంటారనీ ఆ పత్రిక వ్రాసినది

నూనెగని ప్రాంతమైన ఖుజిస్థాన్ రాష్ట్రపు కొత్త గవర్నర్ మీర్ జలాలీ నేడు అక్కడికి వెళ్ళారు శాంతియుతంగా జాతీయకరణాన్ని నిర్వహించటానికి ప్రయత్నిస్తానని ఆయన అన్నారు.

ట్రూమన్‌కి జవాబు

నూనె సమస్యలో బ్రిటన్‌తో సంప్రదింపులు జరపవలసినదని హెచ్చరిస్తూ పర్షియా ప్రధానికి ట్రూమన్ పంపిన సందేశానికి ప్రధాని మొసాదిక్ జవాబును తయారుచేశారు ఆయన ఈ జవాబును విన్న రాష్ట్రమంత్రివర్గ సమావేశంలో చదివి వినిపించారు. ఈ జవాబులో పాటుగా బ్రిటిషు విదేశాంగకార్యదర్శి రాయ

(2 వ పేజీ చూడుడు)

దేశ వ్యవసాయాభివృద్ధికి దోహదం చేసే కర్షకసైన్య శిక్షణ కేంద్రం

ఢిల్లీసమీపంలో6వ తేదీనరాజేన్ బాబుప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 3 కర్షకసేవను తర్ఫీదుచేయు మొదటి కేంద్రమును రిపబ్లిక్ అధ్యక్షులగు డా॥ రాజేంద్రప్రసాద్ గారు ఢిల్లీ దగ్గరనున్న సాహిబాబాదు గ్రామములో జూన్ 6 వ ప్రారంభించెదరు ఇచ్చట శిక్షణము పొందు మొదటి జట్టులో దాదాపు 80 మంది విశ్వవిద్యాలయవిద్యార్థులను చేర్చుకొనెదరు వీరు కంపోస్టు ఎరువును తయారు చేయుటకు గుంటలు త్రవ్వుట మున్నగు వ్యవసాయాభివృద్ధి కార్యక్రమములను గ్రామములో జరుపాగించెదరు వ్యవసాయ విస్తరణ కార్యకలాపములతో సంబంధముగల ఆఫీసర్లను, వర్కర్లను సంఘటితపరుచుటయు, వ్యవసాయ కౌశల్యకలాపములలోనికియువకులనాకర్షించుటయు వ్యవసాయ విస్తరణ, అభివృద్ధి కార్యకలాపములలో ఆసక్తి కలిగించుటయు ఈకర్షకసైన్య నిర్వహణ ఉద్దేశమైయున్నది జిల్లాలో వ్యవసాయవిస్తరణ కార్యకలాపములలో పనిచేయుచున్న అధికారులను, అనధికార వర్కర్లను, విద్యార్థులను, ముఖ్యముగా వ్యవసాయ కళాశాల విద్యార్థులను, యీ పని చేపట్టగోరుపార్లమెంటు సభ్యులు మున్నగువారిని యీ దళములో చేర్చుకొని ఒకమాసము శిక్షణయొసంగి గ్రామములలో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమములను నిర్వర్తించుటకు పంపెదరు

కర్షకసైన్యమును నేర్పరుపవలెను సూచనను శ్రీముంషీ గారుమొదట గతి ఫిబ్రవరిలో గావించియుండిరి తరువాత ఈ భావమును భారతీయ వ్యవసాయశాఖ విస్తరణ స్కీములో చేర్చి వ్యవసాయవిస్తరణకై కేంద్రము నందును, రాష్ట్రములలోను సంఘముల నేర్పరుచుట, ఈ కార్యకలాపములను సాగించుటకు భారతీయుల్ని తయారుచేయుట ఈ పథకములో అంతర్భాగమై యున్నది వ్యవసాయవిస్తరణకై ఇదివరకే భారతప్రభుత్వమువారు కేంద్ర సంఘము నేర్పరచిరి ఈ పని నిర్వర్తించుటలో అమెరికన్ ప్రవీణుడొకడు భారతప్రభుత్వము వారికి సహాయము చేయుచున్నాడు

మరనాగళ్లతో బంజరుభూముల సాగు

న్యూఢిల్లీ, జూన్ 1 అంతర్జాతీయ బాంకు వద్ద తీసుకున్న అప్పుతో రాష్ట్రప్రభుత్వాలు 1951 లో ఈ క్రింద చెప్పిన మేరకు బంజరుభూములను సాగుచేయించాలని న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ భోపాలు ప్రభుత్వ ప్రతినిధులు సమావేశంలో నిర్ణయించబడినది

ఉత్తరప్రదేశం—59 వేల ఎకరాలు
మధ్యప్రదేశం—80 వేల ఎకరాలు
మధ్యభారత్—80 వేల ఎకరాలు
భోపాల్—80 వేల ఎకరాలు

87వ భారీరకం ట్రాక్టర్లు కొనుక్కొనేందుకు అంతర్జాతీయ బాంకు ఇండియాకు 1 కోటి డాలర్లు అప్పు ఇచ్చింది, కాని భారతప్రభుత్వం ఇందులో ఇంతవరకు 50 లక్షల డాలర్లు మాత్రమే తీసుకుంది, ఈ డబ్బుతో 240 ట్రాక్టర్లు వచ్చాయి

ఉత్తరప్రదేశ్‌లో పైకెప్పిన 59 వేల ఎకరాల బంజరుకాక 6 వేల ఎకరాల అరణ్యప్రదేశాన్నికూడా సాగుచేయించాలని నిశ్చయించారు

పసిఫిక్ ప్రాంతద్వీపాలపైతిరిగి ఆధిపత్య స్థాపనకు జపాన్ ప్రయత్నం

ఓకినావా, క్యూరైల్ దీవుల స్వాధీనానికి ఆలోచన

టోకియోలోని అమెరికన్ వర్గాలప్రకటన

టోకియో, జూన్ 3 యుద్ధానికి పూర్వం తన ఆధిపత్యం క్రింద ఉన్న పసిఫిక్ ప్రాంతంలోని ద్వీపాలను తిరిగి సంపాదించడానికి జపాన్ ప్రభుత్వం రాజకీయంగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు ఇక్కడి అమెరికన్ అధికారవర్గాలవారు ఈరోజున చెబుతున్నారు

అమెరికా ప్రతినిధులతో జరిపిన సంభాషణలలో పసిఫిక్ ప్రాంతంలోని ద్వీపాలన్నిటిని తిరిగి తమకు అప్పగించాలని జపాన్ ప్రభుత్వం కోరినట్లు ఉత్తర పసిఫిక్ ప్రాంతంలోని ఒకినావా, రిక్యూ ఆక్రమణలో ఉన్న మ్యూ రైట్సు, బోనిన్, సుచీసూ, బనోటేసూ ద్వీపాలు యుద్ధానికి ముందు జపాన్ ఆధిపత్యంక్రింద ఉండేవి జపాన్ ఆక్రమణలో ఉన్నంతికాలం ఆద్వీపాలకై మిత్రదేశాలతో రాయబారాలు జరిపి సామరస్యంతో వ్యవహరించడం ప్రయోజన కరమనీ, బహిరంగంగా ఆందోళన చేయకూడదనీ జపాన్ ప్రధాని షిగేరూయోషీదా తనతోడి మంత్రులకు సూచించినట్లు తెలుస్తున్నది

అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి జాన్‌ఫాస్టర్ డల్లెస్ ఇటీవల రెండు పర్యాయాలు టోకియోకు వచ్చారు ఆసందర్భాలలో యుద్ధానికి ముందు జపాన్ ఆధిపత్యంక్రింద ఉన్న ద్వీపాలను జపాన్‌కు తిరిగిదత్తంచేసే అవకాశాలు లేవని ఆయన ప్రకటించలేదు అందువల్ల జపాన్ ప్రభుత్వం ఈ విషయంలో ఆశాభావంతో ఉన్నది

ఒకినావా, బోనైడ్ ద్వీపాలను సమితి ధర్మకర్తృత్వాధికారం క్రింద ఉంచాలనే అమెరికా ఇంకా కోరుతున్నది అయినా జపాన్ కోరికలను అమెరికా అంగీకరించవచ్చుననే ఆశాభావం ప్రధాని యోషిదాకు ఉన్నది ఇతర మిత్రదేశాలు మాత్రం జపాన్ వాదనను తీవ్రంగా ప్రతిఘటించవచ్చునని ప్రధానమంత్రికి సన్నిహితంగా ఉన్న వర్గాలవారు చెబుతున్నారు.

శాశ్వతముగా ఉండుటకు
ఎసిసి సిమెంటుతో నిర్మింపబడినది

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
సోల్ మేనేజర్స్ ఆఫ్
ది ఎసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్

గంటల పంచాంగం

ఖర సం॥ జ్యేష్ఠ శు॥ ప్రథమ
1951 సం॥ జూన్ 5 మంగళవారం
సం॥ ప్రథమ రా 12-31 మృ 24-0 వర్జ్యం
ప 11-0 ల 12-48 కు
శు॥ ద్వితీయ జూన్ 6 బుధవారం
బు॥ద్వితీయ రా 2-57 మృ ఉ 7-40 వర్జ్యం
సా 5-7 ల 6 55 కు

ఆంధ్రపత్రిక

ఒకరు చేయని యెడల దీనిపరిందిన పరవరి
యుప్రియము తన మనంబున కగు జా
తాదులకు పలిపేయుటకిని పరాయణము
పరమదర్మపథమును శెంన్ (మహాభారతము)

ఖర సం॥ జ్యేష్ఠ శు॥ ప్రథమ
మంగళ వారం

బ్రిటన్ - పర్షియా తగాదా

పర్షియా-బ్రిటన్ నూనె తగవు రాజీమార్గమున పరిష్కారమగుటకు పరిస్థితులు గతి వారములో కంటె ఇపుడు ఎక్కువ అనుకూలముగ నున్నట్లు కన్పించును జూన్ 4 వ తేదీలోపున ఆంగ్లో - ఇరానియన్ నూనె కంపెనీవారు పర్షియా ఆర్థిక మంత్రి అడిగేయిలను అమలుజరుపుటకు తమ సంసిద్ధతను వెల్లడింపకున్న పర్షియా ప్రభుత్వము తీవ్రదర్యాలు తీసుకొనగలదని హుస్సేన్ మక్కీ క్రిందటి శనివారము హెచ్చరించి యుండెను బ్రిటిష్ ప్రభుత్వము పర్షియాలోని తమ రాయబారి ద్వారా డాక్టర్ మహమ్మద్ మొసాదిక్‌కు కొత్త ప్రతిపాదనలను అందజేయుటవలన రాజీపరిష్కారమునకు పరిస్థితులు ఎక్కువ అనుకూలముగ మార్పుచెందినట్లు పర్షియన్ వర్గములే భావించుచుండెను

అటు బ్రిటిష్ ప్రభుత్వము, ఇటు పర్షియా ప్రభుత్వముకూడ ఒక మెట్టు దిగివచ్చును ఆంగ్లో-ఇరానియన్ నూనె కంపెనీని పర్షియా ప్రభుత్వము స్వాధీనపరుచుకొనుటకు ఎన్నటికీ సమ్మతింపమన్న బ్రిటిష్ ప్రభుత్వముపారు ఒక విధమైన జాతీయకరణమునకు తమకు అభ్యంతరము లేదని తెలిపిరి బ్రిటిష్ ప్రభుత్వముతో ఈ సమస్యపై సంప్రతింపులు జరపమని పట్టుబట్టిన పర్షియా ప్రభుత్వము కంపెనీ డైరెక్టరులుగ నున్న బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతింపులు జరుపగలమని ప్రకటించెను

హెహరాన్‌లోని అమెరికను రాయబారి డాక్టర్ హెన్రీగ్రాడే పర్షియా ప్రధానమంత్రిని కలుసుకొని ట్రూమన్ విజ్ఞప్తిని విశదము చేసిన అనంతర మొక ప్రకటన చేయుచు బ్రిటిష్ ప్రతినిధివర్గము పర్షియా ప్రభుత్వముతో సంప్రతింపులకు రానున్నట్లు వెల్లడించెను దీనినిబట్టి పర్షియా నూనెతగాదాను రాజీసంప్రతింపులద్వారా పరిష్కరించుకొనుటకు ఇరుపక్షములు సమ్మతించినట్లు, అట్టి రాజీ సంప్రతింపులు జరుపుకొనుటకు సిద్ధముగ నున్నట్లు స్పష్టమగుచున్నది

పర్షియాకు బ్రిటిష్ సహాయము ఎంత అవసరమో, బ్రిటనుకు పర్షియా సహకారముకూడ అంతి అవసరమే ఆంగ్లో-ఇరానియన్ నూనె కంపెనీపై తమ ఆధిపత్యమును బ్రిటన్ వదలుకొనగలదు గాని పర్షియాలో కమ్యూనిస్టు ప్రభుత్వమేర్పడుటను మాత్రము ఎన్నటికీ సహింపదు డా॥ మొసాదిక్ మంత్రివర్గము పతనముతో టుడ్యాదెహపుడు అధికారమునకు వచ్చుటకు పరిస్థితులు ఎక్కువ అనుకూలముగ నుండును ఇందువలన బ్రిటన్‌కు పర్షియా నూనె లభింపకుండ పోవుటయేగాక బ్రిటిషుసామ్రాజ్య రహదారులే విచ్ఛిన్నమై పోగలవు

పర్షియాకూడ, బ్రిటన్ అమెరికాలు సహాయ నిరాకరణచేయు పక్షమున నూనె పరిశ్రమను నిర్వహింపజాలదు ఈ పరిశ్రమను మూసివేసిన పర్షియా ఆర్థిక వ్యవస్థే పూర్తిగ శిథిలమైపోవును ఇట్టి పరిస్థితి ఏర్పడుటకు డా॥ మొసాదిక్ అంగీకరించడు అమెరికా తన ఆర్థిక, అంగబలమును పర్షియా ప్రభుత్వము రాజీకి అంగీకరించునట్లు చేయుటకు ఉపయోగించుచున్నది ఈ పరిస్థితులలో ఎవరు తొందరపడినను ఫలితములు అత్యంత విషాదకరముగ నుండును

ఒక్క పర్షియా నుంచే 3 వంతుల పెట్రోల్ సప్లయి

భారతదేశ అవసరాలు : మంత్రి గాడ్గిల్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 4 "భారతదేశపు అవసరాల్లో దాదాపు మూడువంతుల (74%) పెట్రోలు పర్షియానుంచి వస్తున్నది దేశంలో ఉత్పత్తి అయే పరుగు కేవలానికి కావలసిన దానిలో 20 వ వంతు కూడ మే ఉంటుంది పర్షియానుంచే కాక బహరీన్ ద్వీపాలు, సౌదీ అరేబియా, దూరప్రాచ్యాల నుంచికూడా సప్లయి అవుతున్నది మరికొంత కాలంవరకూ బర్మానుంచి ఏమీసప్లయి అయేటట్లు కనిపించదు" అని సప్లయి మంత్రి గాడ్గిల్ నేడు భారత పార్లమెంటులో పల్లడించారు

బొగ్గులోనుంచి కృత్రిమ పద్ధతుల్లో పెట్రోలు తయారుచేయటం చాల ఖరీదవుతుందనీ, ప్రస్తుతం దానిని భారత ప్రభుత్వం తలపెట్టలేదనీ ఆయన తెలియజేశారు

ఇండియా తాలూకు బోటు మీద పాకిస్తాన్ పోలీసుల కాల్పులు

పార్లమెంటులో కేస్కర్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 4: మే 19 వ తేదీనాడు కొందరు పాకిస్తాన్ పోలీసులు భారతీయ జాలరులమీద కాల్పులు జరిగించిన విషయమై పశ్చిమబెంగాలు ప్రభుత్వం తూర్పు బెంగాలు ప్రభుత్వానికి తన ఆక్షేపణ తెలియజేసిందని భారత ఉపవిదేశాంగ మంత్రి నేడు పార్లమెంటుకు తెలియజెప్పారు

ఈ కాల్పుల ఫలితంగా బోటు తల్లక్రిందు లైపోయింది అందులో వున్న ముగ్గురు జాలరులు 11 మంది ప్రయాణీకులు నీళ్ళలో పడిపోయారు ఒక జాలరిపడు ఒక ప్రయాణీకుడు మాత్రం గట్టుకు చేరుకున్నారు

పాకిస్తాన్ తీరానికి ఎదురుగా బోటును కట్టివేయలేదన్న కారణంగా పాకిస్తాన్ ఈ బోటుమీద ఈ కాల్పులు సాగించాయి పశ్చిమ బెంగాలు ప్రాంతీయ ఉత్తరాలకి తూర్పుబెంగాలు ప్రభుత్వం ఇంకా ప్రత్యుత్తరం ఇవ్వలేదు

జర్మనీ ఆయుధబల పునర్నిర్మాణం హర్షిస్తారా?

తూర్పుజర్మనీలో ప్రజాభిప్రాయ నిర్ణయానికి వోట్లు

బెర్లిను, జూన్ 5: జర్మనీకి సైనికబల అయుధబల నిర్మాణం జరుగుటకు మీరు ప్రతికూలంగా ఉన్నారా? 1951 సం॥లో జర్మనీలో సంధిపత్రము ధ్రువీకరింపబడుటకు మీరు అనుకూలంగా ఉన్నారా? ఈ ప్రశ్నకు తూర్పుజర్మనీలో అవునా కాదనా అనే జవాబుల్ని ప్రజలు ఉన్న జర్మనీలో ప్రజాభిప్రాయమును నిర్ణయించుటకై వోట్లుగైకొనబడుచున్నది కమ్యూనిస్టు రాజ్యాలచే ప్రతిష్ఠింపబడిన ప్రపంచ శాంతిమండలివారిచే యీ ప్రజాభిప్రాయ నిర్ణయము జరుపబడుచున్నది. ఈ జనజాగృతి నిర్ణారణయందు ఎక్కువగా పాల్గొనవారాని జర్మనీ జర్మనీలోనే కాక పశ్చిమ బెర్లినులోను నిర్మింపబడుచున్నవి

ఈ వోట్ల ఫలితము జూన్ 8 వ తేదీ ప్రకటింపబడును కనీసము మూడో 96 శాతంగల ఆ ప్రశ్నలకు సుముఖంగానే వోట్లు యివ్వగలరని తీర్మానింపబడుచున్నది.

పార్టు 'సి' రాష్ట్రాల బిల్లు

చర్చ మొదలైంది

న్యూఢిల్లీ, జూన్ 5: పార్టు 'సి' రాష్ట్రాల బిల్లుమీద చర్చను మొదలు పెట్టడం జరుగుతుంది తేలింది

ఇందుకు కారణం ఏమిటో వివరిస్తూ కేంద్ర స్థానాల మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారు మూడుగంటలసేపు ఇంతమంది సభ్యులు తమ్ము కలుసుకొని బిల్లులో కొన్ని మార్పులు చేయడం అవసరమని కోరారని, వారి సూచనలను బట్టి, బిల్లుయొక్క కొంత మార్పు అవసరమైనట్లు కన్పించినదని, ఇప్పుడు ఆ సూచనలను పరిశీలించవలసిన తేదీ మే కాబట్టి కోరడం జరిగిందని తెలియజేశారు

ప్రాంతీయ పార్టీల ప్రశ్నకు సమాధానం ఇస్తూ, తమిళ ప్రభుత్వం ప్రత్యేకపెట్టడం మానుకోలేదని, కాబట్టి మాత్రం కేంద్ర మంత్రి అయ్యంగారు అన్నారు

సోషలిస్టు కార్మికుల్లో చీలిక

బొంబాయి, జూన్ 3 సోషలిస్టు పార్టీని ధ్వంసంతో అసంతృప్తిచెందిన కార్మికులు ప్రస్తుతం పశ్చిమబెంగాలు గిల్డ్ కాంగ్రెస్ యూనియన్ పాలకవర్గము నేడు సమావేశమై ఒక మిల్ మజ్దూర్ యూనియన్‌ని స్థాపించాలని నిర్ణయించారు

ఈ కొత్త యూనియన్ తన నేడు ముద్రించిన ఎర్ర కాంబాను తన చిహ్నంగా కూడుకుంది కానిమీద ఇతర సభ్యత్వ తేదీ ఉండవు

మద్రాసు విశ్వవిద్యాలయం

పరీక్ష ఫలితాలు

మద్రాసు, జూన్ 4: గత మార్చి, ఏప్రిల్ నెలలలో మద్రాసు విశ్వవిద్యాలయం వారు జరిపిన ఈ కింది పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు.

బి ఇ ప్రథమపరీక్ష

1 టు 3 5 7 8 10 టు 12 14 టు 16 18 20 టు 27 29 30 32 టు 35 37 టు 45 47 49 టు 56 58 టు 60 62 టు 83 85 టు 92 316 19 20 22 23 25 టు 27 29 31 32 34 36 టు 47 49 50 52 టు 56 58 60 62 టు 65 67 టు 71 73 74 76 77 79 టు 82 84 టు 90 92 94 95 580 టు 86 88 89 91 టు 95 97 టు 99 601 టు 9 11 టు 15 17 18 20 టు 25 27 టు 31 33 టు 35 37 టు 49 52 54 టు 58 60 61 63 టు 65 67 టు 80 82 84 86 88 89 91 టు 93 97 టు 701 4 టు 9 12 టు 21

ఈ దిగువ నెంబరుల ఫలితాలు ప్రకటించలేదు 4,13

బి ఇ 2 వ పరీక్ష

98 టు 98 101 టు 6 8 టు 10 14 టు 16 18 19 21 టు 25 30 31 35 36 38 టు 49 51 52 54 57 58 62 63 67 69 72 892 95 టు 99 401 టు 7 9 టు 20 22 25 టు 36 39 41 టు 56 59 టు 66 735 టు 82 84 టు 89 41 టు 43 45 47 టు 49 51 టు 54 56 58 60 61 63 65 టు 69 71 టు 76 79 80 82 83 85 టు 87 89 91 టు 94 96 800 1 3 5 6 9 టు 15 17 19 టు 21 23 టు 28 30 32 35 85 87 టు 43 45

బి ఇ మూడవ పరీక్ష

సివిలు బ్రాంచి 178 టు 75 77 78 81 టు 88 85 టు 90 93 టు 95 97 టు 207 10 టు 12 52 55 468 టు 76 79 టు 80 82 84 85 88 టు 96 98 508 టు 5 848 49 51 52 54 59 60 62 టు 64 67 70 టు 78 80 82 టు 86 88 టు 93 986 టు 89 91 టు 93 97 1018 19

మెకానికలు : నెం 217/20 22 టు 26 82 901 3 5 6 10 11 15 టు 17 19 22 25 28 టు 31 33 34 36 37 40 99 1001 3 6 7

ఎలక్ట్రికలు : 286 88 89 41 టు 45 47 టు 50 59 607 టు 10 13 18 15 టు 18 20 941 టు 44 48 టు 50 52 55 56 60 టు 63 65 67

టెలికమ్యూనికేషన్సు : 969 టు 71 73 75 టు 77 80 టు 85 1016

బి ఇ డిగ్రీ ఆఖరు పరీక్ష

సివిలు 1వ తరగతి : 266 67 73 75 78 89 526 27 30 టు 32 34 37 40 43 48 49 53 టు 56 1028 34 61 64 66 69 టు 44 46 48 టు 50 56 60 టు 62 64 66 70 టు 72

2వ తరగతి 266 70 టు 72 74 77 79 82 84 టు 86 90 92 96 528 టు 25 28 29 38 42 45 47 50 టు 52 1022 25 టు 27 29 32 35 37 45 51 59 63 65 67 టు 69 76 80

మెకానికలు 1 వ తరగతి 295 టు 98 804 07 1091 94 97 99 90 టు 93 97 1100 02 టు 04 07 09

2 వ తరగతి 294 99 800 02 05 06 06 1008 06 82 86 89 99 1105 06 08 10 13 14

ఎలక్ట్రికల్ 1 వ తరగతి : 808 10 11 18 559 63 65 68 70 75 77 టు 79 1116 18 19 28 టు 29 32 టు 34 36 టు 86

2 వ తరగతి : 812 14 558 60 టు 62 69 71టు75 1115 17 20 22 30 31

టెలికమ్యూనికేషన్సు 1 వ తరగతి : 1142 43 45 46 54

2 వ తరగతి : 1144 47 50 52 56 55 56 58 59

హైడ్రో 1 వ తరగతి : 1160 64 65 67 68

2 వ తరగతి : 1161 టు 63 66 69

1021 నెంబరు ఆఖరుపరీక్ష ప్రాక్టికల్సు కాని 3 వ పరీక్ష యింకా మిగిలివుంది

టెలికమ్యూనికేషన్సు అడిషనల్ 2 వ తరగతి : 1170 మాత్రం.

బి ఎ ఆనర్సు - ప్రారంభం

1 టు 3 5 6 9 10 12 టు 14 16 టు 22 25 26 28 29 31 33 టు 40 45 టు 48 50 టు 55 57 60 62 టు 67 69 78 టు 76 78 79 81 టు 86 88 టు 90 94 96 98 102 టు 4 7 టు 20 22 23 25 టు 54 56 టు 69 71 73 75 టు 81 83 టు 85 87 88 90 టు 96 98 టు 202 5 టు 8 11 టు 14 17 19 టు 26 25 టు 27 29 టు 33 35 36 38 టు 44 50 54 56 టు 59 61 64 66 70 75 78 80 83 84 87 టు 89 91 టు 93 900 టు 3 6 11 టు 13 15 18 20 22 26 టు 28 30 33 35 37 42 45 47 49 50 52 55 59 61 63 64 67 టు 73 76 78 79 టు 82 84 టు 87 89 90 92 93 96 401 టు 5 7 టు 11 13 టు 18 20 టు 23 27 టు 35 37 టు 39 42 టు 46 48 49 51 టు 73 80 టు 82 84 85 86 88 89 93 94 500 7 8 10 12 13 15 17 20 24 26 టు 28 30 టు 32 34 35 37 38 40 42 టు 45 47 టు 49 51 54 టు 65 67 టు 70 72 టు 76 79 81 87 టు 92

ఈ దిగువ నెంబర్లు ప్రకటించలేదు 30 91 92 121 70 247 48 52 74 95 97 308 17 24 32 51 60 63 419 26 47 564

బి ఎ ఆనర్సు - ఆఖరు

1 ఎ. సెక్షన్లు

1 వ తరగతి : 8 9 10 13 56 56 టు 58 60 61 63 64 71 72 75 76 79 104 8 టు 11 15 17 19 20 23 26 30 42 54 55 319 28

2 వ తరగతి 4 6 8 67 74 78 102 3 6 12 16 22 25 49 50 52 56

3 వ తరగతి : 2 5 7 12 54 55 59 65 66 68 70 76 105 7 18 24 27 32 టు 36 38 టు 41 43 టు 45 317 20 24

బి ఎ డిగ్రీ ఫలితాలు 62 69 129 48 56 816

2 బ్రాంచి - ఫిలాసఫీ

3 వ తరగతి 19 20 825

తొ వ తరగతి : 15 టు 18 160 టు 62

3 వ బ్రాంచి చరిత్ర

1 వ తరగతి : 25

2 వ తరగతి 21 టు 24 26 163 64 67 72 74 టు 77 79 326 టు 30 33 38

3 వ తరగతి 165 66 69 టు 71 78 76 331

4 బ్రాంచి ఎకనమిక్సు

1 వ తరగతి 42 43 84 98 189 200 71 85

2 వ తరగతి 27 28 30 టు 35 37 టు 40 45 80 టు 82 85 86 88 టు 90 92 94 టు 97 99 100 30 టు 32 35 టు 88 90 టు 92 94 టు 99 201 టు 4 7 15 25 31 32 37 39 40 42 45 47 49 51 58 62 64 టు 67 69 72 టు 75 78 టు 84 86 87 89 90 337 టు 40 42 టు 45 48 49 51 టు 53

3 వ తరగతి 29 36 41 93 183 206 9 12 14 16 17 19 23 24 26 28 టు 30 33 టు 35 38 41 43 44 48 50 52 53 55 57 61 63 70 88 384 టు 36 41 46 47 50

బి ఎ కి ఫిఫార్సు 211 20 21 46 54

5 పొలిటిక్సు

1 వ తరగతి 299 305

2 వ తరగతి 291 టు 97 300 టు 2 4 టు 54 55

3 వ తరగతి 298 308

7 ఇంగ్లీషు

1 వ తరగతి 51 మాత్రం

2 వ తరగతి 48 టు 50 52 356

బి ఎ కి ఫిఫార్సు 307 358

8 సంస్కృతం

2 వ తరగతి 359

13 ఇస్లాం చరిత్ర

1 వ తరగతి : 310 12 14

2 వ తరగతి 318 69

3 వ తరగతి 311

14 జాగ్రఫీ

2 వ తరగతి : 361

బి ఎ కి ఫిఫార్సు 315

ఎం ఎ డిగ్రీ

1 ఎ సెక్షన్లు

1 వ తరగతి 86 65

2 వ తరగతి : 64

3 వ తరగతి : 2 4 6 35 37 39 టు 61 68 66 69 71 189 41 44 45

2 ఎ ఫిలాసఫీ

2 వ తరగతి : 12, 75

3 వ తరగతి 8 9 11

3 చరిత్ర

1 వ తరగతి : 18

2 వ తరగతి : 15 16 76 78 టు 80 82 టు 84 86 148 టు 50

3 వ తరగతి 18 14 77 85 87

4-ఎకనమిక్సు

1 వ తరగతి : 19 42 96 99 100 52 53

2 వ తరగతి 20 22 24 టు 26 39 48 టు 46 48 51 88 టు 90 92 టు 97 101 7 51 54

3 వ తరగతి 21 23 27 టు 30 47 91 108 3 55

5-పొలిటిక్సు

2 వ తరగతి : 111 13 14 56 57.

3 వ తరగతి : 110 112

7-ఇంగ్లీషు

1 వ తరగతి : 115 159

2 వ తరగతి : 117 161

3 వ తరగతి : 116 162 టు 166.

8-సంస్కృతం

1 వ తరగతి : 120 22 67.

3 వ తరగతి : 121.

11-తెలుగు

2 వ తరగతి : 128 129

12 హిందీ

3 వ తరగతి 124

14 జాగ్రఫీ

3 వ తరగతి 186 87 78

బి ఎస్ సి ఆనర్సు

1 వ భాగం-ఇంగ్లీషు

9 10 13 టు 15 17 టు 26 64 టు 79 109 టు 20 22 23 26 టు 33 34 టు 49 51 52 54 టు 57 59 టు 63 65 67 281 టు 83 85 టు 87 89 టు 91 94 97 99

ఈ దిగువ ఫలితాలు ప్రకటించలేదు 295 296.

2 బ్రాంచి-ఫిలాసఫీ

1 వ తరగతి 82 85 87 89 90 టు 92 95 టు 97 99 178 75 301

2 వ తరగతి : 27 టు 29 31 33 35 36 54 56 90 92 98 170 72 74 76 77 800 02 05

3 వ తరగతి 54 36 165 69 71

3 బ్రాంచి-కెమిస్ట్రీ

1 వ తరగతి 2 టు 4 187 88 90టు98 96 97 99 207 14 15 19 22

2 వ తరగతి : 1 5 6 8 186 89 94 95 98 205 06 08 టు 18 18 20

3 వ తరగతి : 7 321 309

4 బ్రాంచి - బొటనీ

1వ తరగతి : 334

2వ తరగతి 229 30 32 36 38

3వ తరగతి : 231 33 37 313 టు 15 17

5-జూలజీ

1వ తరగతి 248

2వ తరగతి : 49 టు 57 240 41 44 టు 46 320 22 26

3వ తరగతి : 242 321

6-జియాలజీ

1వ తరగతి : 252 57 టు 60 325

2వ తరగతి : 253 55 61

బి ఎస్ సి డిగ్రీ ఫిఫార్సు 251

6-జాగ్రఫీ

1వ తరగతి : 270 327 328

2వ తరగతి : 269 72 326

3వ తరగతి 273

బి ఎస్ సి డిగ్రీ ఫిఫార్సు 271

సప్లిమెంటరీ విషయాలు

40 టు 48 58 టు 68 95 టు 108 65 79 టు 85 200 టు 4 26 టు 28 29 47 టు 50 68 టు 68 74 టు 76 78 98 305 టు 7 9 టు 12 18 19 24 29

ఎం ఎ డిగ్రీ సైన్సు

2 ఫిజిక్సు

1వ తరగతి : 331 332

2వ తరగతి : 330.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

పరీక్ష ఫలితాలు

హైదరాబాద్ జూన్ 1 ఈ ఏప్రిల్‌లో జరిగిన యల్ యల్ బి (ప్రివియస్) పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థుల రోల్ నెంబర్లను యీ దిగువ పొందుపరుస్తున్నాము

4 9 10 12 13 15 17 18 21 22 24 31 32 37 39 42 44 46 49 51 53 56 57 60 61 64 67 68 75 76 78 80 టు 84 86 89 91 94 95 99 103 04 06 టు 09 11 15 18 21 టు 29 31 32 34 35 38 42 43 45 48 టు 52 54 టు 58 60 62 టు 68 71 72 75 77 79 80 83 85 86 92 94 201 03 04 07 08 10 11 12 217

యల్ యల్ బి ఫైనల్

మొదటితరగతి 224

రెండవ తరగతి 221 టు 23 25 26 29 31 టు 35 38 టు 40 43 45 47 48 52 టు 56 60 63 64 67 టు 69 71 82 టు 88 92 టు 96 98 99 300 01 02 07 11 13 18 20 321

యం యస్ సి (ప్రీవియస్, ఫైనల్)

యం యస్ సి (ప్రీవియస్)

కెమిస్ట్రీ : 13 టు 15 18 టు 23

బాటనీ 39 40 41 43 టు 48 50

బి యస్ ఒరిజినల్ పరీక్షలో వ పద దుకు 11 నెంబరు ఫలితము ప్రకటి పబడకు డా చిలిపేయబడినది

యం యస్ సి ఫైనల్

ఆర్గానిక్ కెమిస్ట్రీ

మొదటితరగతి : 72 74 70

రెండవతరగతి 69 71 73

మూడవతరగతి :—ఎవరూలేరు

బాటనీ

మొదటితరగతి —ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు

రెండవతరగతి 94 టు 98

మూడవతరగతి —ఎవరూ లేరు

బి యస్ సి

మొదటితరగతి : 482

రెండవతరగతి 7 10 11 31 40 100 206 356 404 428 429 430 436 442 447 461 466 467

మూడవతరగతి 2 9 15 26 32 34 35 36 39 43 50 51 54 55 58 59 63 66 67 74 83 86 91 98 99 102 42 51 59 61 63 70 76 207 9 27 28 32 34 73 75 79 82 97 300 53 54 55 59 60 62 63 64 66 69 78 80 82 85 86 91 93 99 400 9 13 34 33 37 39 40 55 62 64 65 68 73 74 83 85

ఈ దిగువ నెంబర్లు ప్రకటన పొందవలసిన పరీక్షలో ఉత్తీర్ణులై పరీక్ష పూర్తిచేశారు

123 ఇంగ్లీషు కెమిస్ట్రీ 126 కెమిస్ట్రీ 129 ఇంగ్లీషు 131 ఇంగ్లీషు 132 ఇంగ్లీషు 351 మూడవఆర్టు 457 మూడవఆర్టు 459 మూడవఆర్టు 460 మూడవఆర్టు 479 కెమిస్ట్రీ

కొన్ని పజ్జట్లలో ఉత్తీర్ణులైనవారు

4 ఇంగ్లీషు కెమిస్ట్రీ జియాలజీ 13 బాటనీ జూలజీ 14 కెమిస్ట్రీ జూలజీ 19 ఇంగ్లీషు జూలజీ 41 కెమిస్ట్రీ జూలజీ 42 కెమిస్ట్రీ జూలజీ 47 ఇంగ్లీషు కెమిస్ట్రీ జూలజీ 49 ఇంగ్లీషు బాటనీ జూలజీ 60 కెమిస్ట్రీ బాటనీ జూలజీ 70 బాటనీ జూలజీ 76 ఇంగ్లీషు జూలజీ 78 ఇంగ్లీషు కెమిస్ట్రీ జూలజీ 80 కెమిస్ట్రీ జూలజీ 97 ఇంగ్లీషు కెమిస్ట్రీ 103 కెమిస్ట్రీ జూలజీ 120 కెమిస్ట్రీ 124 ఇంగ్లీషు 213 కెమిస్ట్రీ పేపర్సు 326 ఇంగ్లీషు కెమిస్ట్రీ పేపర్సు 334 ఇంగ్లీషు కెమిస్ట్రీ 342 కెమిస్ట్రీ 347 ఇంగ్లీషు 348 ఇంగ్లీషు 349 ఇంగ్లీషు 357 ఇంగ్లీషు జూలజీ

358 ఇంగ్లీషు జూలజీ 361 కెమిస్ట్రీ జూలజీ 370 ఇంగ్లీషు జూలజీ 384 కెమిస్ట్రీ మూడవఆర్టు 390 ఇంగ్లీషు కెమిస్ట్రీ 393 కెమిస్ట్రీ పేపర్సు 443 ఇంగ్లీషు కెమిస్ట్రీ పేపర్సు 449 కెమిస్ట్రీ మూడవఆర్టు 451 ఇంగ్లీషు కెమిస్ట్రీ 456 కెమిస్ట్రీ 476 కెమిస్ట్రీ 477 కెమిస్ట్రీ 466 పేపర్సు 444 ఇంగ్లీషు కెమిస్ట్రీ

పిడుగుపడి మిలిటరీ విమానం ధ్వంసం

11 మంది దుర్మరణం

న్యూయోర్క్ (రెక్సాస్), జూన్ 4: ఒక మిలిటరీ రవాణావిమానం ప్రయాణంలో వుండగా జారిమీద పిడుగుపడి, పగిలి అందులోవున్న 11 మంది వైమానికులలోను నేల కూలింది వైమానికులంతా చనిపోయారు

బొలెట్ పెట్టెలు

మదరాసు, జూన్ 4: రానున్న జనరల్ ఎన్నికలలో బాలెటు పెట్టెలు ఒకే పరిమాణం వుండాలని పట్టుబట్టి మదరాసు ప్రభుత్వమే కేంద్రప్రభుత్వము కోరినట్లు నివ్వయున్న 1 20,000 లోహపెట్టెలను వాడుటకు వీలులేదని ఎన్నికల కమిషన్ తెలియజేసిందని అర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు విలేకరులకు తెలిపారు మదరాసు ప్రభుత్వము కి లక్షల ఉక్కు బాలెటు పెట్టెలకు అర్థరు ఇచ్చినట్లు రియుచున్నది ఉక్కుబాలెటు పెట్టె 1 కి 8-0 ఖర్చు అంచనా వేయబడెను,

8-కెమిస్ట్రీ

ఎవ్వరు హాజరు కాలేదు

4-బాటనీ

3 వ తరగతి 334 35 37

బి కాం. ఆనర్సు

1-ఇంగ్లీషు

1 టు 8 10 టు 13 14 15 18 20 26

ఈ దిగువవారి ఫలితములు ప్రకటింపబడి 13 16 17 19 21 టు 24

2-వ భాగం ఆఖరు

1 వ తరగతి 37 38

2 వ తరగతి : 27 31 టు 35

3 వ తరగతి : 29 30 36 39 టు 42 44 టు 46 48 50

బి కాం డిగ్రీ ఫిఫార్సు 46

బి ఒ ఎల్ డిగ్రీ

1 వ భాగం ఇంగ్లీషు నెం 1 మాత్రం

తెలుగు

1 వ తరగతి 8

2 వ తరగతి 9

సర్టిఫికేటు పరీక్షలు

ఫ్రెంచిభాష 3 6 టు 8

4 వ నెంబరు ప్రకటింపబడదు

జర్మనుభాష 9 11 13 16 టు 21 23 టు 26 29 టు 32 36 38 40 42 43

డిప్లమా పరీక్ష

ఫ్రెంచి 44 టు 47

జర్మను 48 50 టు 56 56 36 58

జర్నలిజం

షార్టుహాండు 1 2

టైపురైటింగు : 1.

సైప్రెస్ దీవికి బ్రిటిష్ పెరాషూట్ దళం

అల్కార్ షాట్ (బ్రిటన్), జూన్ 3: బ్రిటిష్ పెరాషూటుదళం ఒకటి గ్రీస్ సమీపంలో ఉన్న సైప్రెస్ దీవికి బోమ్మ వారంనాడు బయలుదేరుతున్నది అదనపు ఎక్ కర్నల్ కమాండెంట్‌గా ఉన్న ఎస్ మార్షల్ మాంట్‌గోమరీ నేడు ఆదళ సైనికులను కలుసుకుని మాట్లాడుతూ, అవసరమయినప్పుడు సత్వరదర్శ తీసుకొనటానికి వీలుగా ఉండేటట్టి వారు సెల్లుతున్నారని అన్నారు ఆ సైనికులు కనీసం ఏడాదివరకూ స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం లేదని ఆయనఅన్నారు

నూనె తగాదా. పర్షియాకు బ్రిటన్ కొత్త సూచనలు

(1-వ పేజీ తరువాయి)

పారిశ్రామికాన్ని పంపుతామని చేసిన ప్రతిపాదనకు కూడా జవాబు ఇవ్వబడుతుందని తెలుస్తున్నది

కిందటి శుక్రవారరోజునాడు మొసాదిక్ కి అందజేయబడిన ఇంకొక ఆట్లీకి ఉద్దేశింపబడినదనీ పొరబాటున అది ఆయనకు పంపబడినదనీ, అసలు సందేశం నేడు ప్రధానికి అందజేయబడినదనీ టెహరాన్‌లో అమెరికన్ రాయబారి గ్రాడీ పల్లడించారు అయితే ఈ రెండు సందేశాలకూ తేడ్పులేకపోగా తేడా ఏమీలేదని అమెరికా బ్రిటిషాంగ్ కార్యాలయం వాషింగ్టన్‌లో పల్లడించినది

టెహరాన్ పత్రికల ప్రశ్న

కొన్ని టెహరాన్ పత్రికలు నేడు ట్రూమన్ సందేశంమీద వ్యాఖ్యానిస్తూ "ఆంగ్లో-పర్షియన్ వివాదాన్ని గురించి ప్రెసిడెంట్ ట్రూమన్‌కి అంత అంగీకార ఎందుకో మాకు అర్థంకావటంలేదు" అని వ్రాసినవి

కంపెనీ భారతీయోద్యోగుల కుటుంబాలు

బొంబాయి, జూన్ 3 ఆంగ్లో ఇరానియన్ కంపెనీలో పనిచేసే భారతీయోద్యోగుల కుటుంబాలకు సెలవిచ్చి 50 మంది స్త్రీలు పిల్లలు నేడు బందరునుంచి బయలుదేరి బొంబాయికి చేరుకున్నారు ఇంకా 100 కుటుంబాలు స్వదేశానికి రావాలని ఎదురు చూస్తున్నవనీ, ఇటీవల అర్కడజరిగిన కల్లోలాల్లో భారతీయులను ఎవ్వరూ హింసించలేదనీ ఒక ప్రయాణీకుడు తెలియజేశాడు

పర్షియా ప్రధాని సమాధానం

టెహరాన్, జూన్ 4: అధ్యక్షుడు ట్రూమన్ పంపిన సందేశానికి పర్షియా ప్రధానమంత్రి డా॥ మొసాదిక్ నేడు స్వయంగా ప్రత్యుత్తరం బ్రాడ్కాస్టు చేసి, ఈ ప్రత్యుత్తరాన్ని ఆంగ్లో నేషనల్ కంపెనీ కమిటీ (తమకుగనులను జాతీయపరచే యోజనానికి ఏర్పడిన కమిటీ) ఆమోదించినమీదట బ్రిటిష్ గవర్నమెంటు అంగీకరించనీ నేషనల్ కమిటీ అధ్యక్షుడు హుస్సేన్‌మక్కీ నిన్న ప్రకటించాడు పెర్షియా ప్రధాని ప్రత్యుత్తరం బ్రిటిష్ గవర్నమెంటు యింకా 48 గంటల్లో చేరుతుందని ఆయన అన్నాడు.

"ఇరాన్ ఒక అగ్నిపర్వతంలా వుంది ప్రజల ఆశయాలను సరిచేర్చకపోతే ఈ అగ్నిపర్వతం పేలి నాశనమై పోవడం కాయము ఇలాంటి విపత్కాలం సంభవించకుండా చేసే ఆలస్యాన్ను ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీవారు టెహరాన్‌కు పంపే అధికారవర్గంలో బ్రిటిష్ నౌకాశాఖ ప్రతినిధులను కూడా చేర్చవచ్చును, అందుకు మా అభ్యంతరం ఏమీ లేదు

బ్రిటిష్ నౌకాశాఖకు ఆయిల్ కంపెనీలో పాటాలు ఉండటంవల్ల నౌకాశాఖ ప్రతినిధులను కూడా రాయబారివర్గంలో చేర్చుకోటం న్యాయమే కాని తమురుగనులను జాతీయపరచేయటం అనే విషయంమీద చర్చకు తావు లేదు, ఆ విషయానికి ముందు అంగీకరించి ఆ తర్వాతే రాయబారవర్గాన్ని పంపాలని మేము కోరుకున్నాము" అని ఆయన చెప్పాడు

"అంతర్జాతీయ కోర్టుకి ఈ విషయం విచారించే అధికారంలేదు కారణం ఏమిటంటే ఒడంబడికలో అంతర్జాతీయ విచారణకు అవకాశం కల్పిస్తూ ఒకక్లాజు అనుబంధంగా చేర్చబడివున్నా, ఆక్లాజు పార్లమెంటు ఇంతవరకు ఆమోదించి వుండలేదు"

ఘోష్ కృపలానీ సంప్రతింపులు

న్యూఢిల్లీ, జూన్ 4: పశ్చిమ బెంగాల్ కృషక్-ప్రజా-మజ్దూర్ పార్టీ నాయకుడు డా॥ ప్రఫుల్లచంద్ర ఘోష్‌గారు, అధ్యక్షులు డా॥ సుశీల్‌చంద్ర బెనర్జీగారు

తమిళనాడు చేనేతవారి సభ

పరిశ్రమలమంత్రి సందేశం

మగుర జూన్ 3 నూలును ఎక్కువ తెప్పించి పక్రమముగ పంపిణీ చేయుటకు ప్రభుత్వము వారిన్ని ప్రయత్నములు చేసి ననూ బినామా మగ్గములు, అనీతిచర్యలు పెరిగించివగాని అభివృద్ధి కనబడదని పరిశ్రమల మంత్రి శ్రీ సి పెరుమాళ్ స్వామిరెడ్డి తమిళనాడు చేనేతవారి మహాసభకు ఒకసందేశం పంపారు

సమావేశమునకు రాజాలనందుకు విచారము జెప్పుచ్చుచూ చేతవారి దుస్థితిని తొలగించుటకు ప్రభుత్వమువారు కాయకష్టులా కృషి చేయుచున్నారనియు తాము ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వముతో జరిపిన వుత్తర ప్రత్యుత్తరముల ఫలితముగ ప్రాతిపదిక కోటా మీద, ఆదనముగ నూలు లభించినదని శ్రీ పెరుమాళ్ స్వామి రెడ్డి తెలిపారు

నూలుకొరత అఖిలభారత సమస్యఅయింది అయినా మన రాష్ట్రమునకు ఎక్కువగ నూలు సంపాదించగలిగాము గతకొన్ని నెలలుగా సప్లయిలు ఎక్కువగ చేరుతూనే యున్నవి త్వరలో పరిస్థితి బాగు పడుతుందని ఆశించుచున్నామని పరిశ్రమలమంత్రి తెలిపారు

చేనేతవారిలో ము శాలు గ్రూపులు ఏర్పడుటను నిరసించి ఇందులవల పంపిణీలో జాప్యము జరుగుచున్నదని శ్రీ పెరుమాళ్ స్వామిరెడ్డిగారు రన్నారు

మహాసభను ఉపక్రమించుచూ ఇండియన్ నేషనల్ ట్రేడు యూనియన్ కాంగ్రెసు తమిళనాడుశాఖ కార్యదర్శి శ్రీ జి రామానుజం ప్రభుత్వము నూలు సమస్యను పరిష్కరించి చేనేతవారి దుస్థితిని తొలగించలేక పోయారన్నారు చేనేతవారికి నూలు సప్లయి చేయుటకు చర్యలు తీసుకొనని యెడల మిల్లు కార్మికులకు సమ్మె చేయమని చెప్పవలసి వస్తుందన్నారు

సభకు అధ్యక్షతవహించిన శ్రీ ఎ వైద్యనాథ అయ్యర్ యం యల్ ఎ మాట్లాడుచు మదరాసు మంత్రులు, పార్లమెంటులోని మదరాసు ప్రతినిధులు రాష్ట్రమంత్రి చేనేతవారి దుస్థితి కేంద్రప్రభుత్వమునకు తెలియ జేయవలసినవారు

మదరాసులో జరుగుచున్న చేనేతవారి సత్యాగ్రహమును సమర్థించుచూ పోలీసు చర్యలకు గురియైన వారికి సానుభూతి తెలుపుచూ మహాసభ వారు ఒక తీర్మానము చేశారు

ప్రభుత్వము చేనేతవారి కోర్కెలను తీర్చనియెడల ప్రత్యక్ష చర్య ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకొనే అధికారమును కార్యవర్గమునకు ఇస్తూ మరొక తీర్మానము చేశారు

రాష్ట్రములో వుత్పత్తిఅయ్యే నూలునుండి చేనేతవారికి ఇవ్వగా మిగులు నూలును మాత్రమే ఇతర వాడకం దార్లకు ఇవ్వవలెననియు, క్రమబద్ధమైన నూలు రేషనింగును అమలు జరుపవలెననీ మహాసభవారు కోరారు

శ్రీ కె ఎ కేశవమీనన్‌కు సన్మానము

మదరాసు, జూన్ 31 సింహళములో హైకమిషనర్‌గ నియమింపబడిన శ్రీ కె పి కేశవమీనన్ గౌరవార్థం నిన్న సాయంత్రం ఉడ్‌లాండ్‌లో చేనేత వస్త్రవ్యాపారులు అల్పాహారమిండు ఇచ్చారు

చేనేత వస్త్రవ్యాపారుల సంఘ అధ్యక్షుడు జనాబ్ మజీద్ సాహెబ్ యం యల్ ఏ శ్రీ మీనన్‌కు స్వాగతమిచ్చుచూ భారతదేశము అందులో ముఖ్యముగ దక్షిణభారతమునకు అనాది సంబంధబాంధవ్యములవున్న సింహళద్వీపమునకు దక్షిణాదివారిని హైకమిషనర్‌గ నియమించినందుకు భారతప్రభుత్వమును అభినందించుచు ఈ సంప్రదాయమును ఇకముందు అనుసరించెదరనియాశించుచున్నామనిరి శ్రీమీనన్ మలయాళీవుండికి అవధికార రాయభారిగవుండి ఎట్లా తమ దేశీయులకు సేవచేసిందీ వివరించి మీనన్ నియామకమువల్ల భారత సింహళ సంబంధములు గాఢములగలవని చెప్పారు

శ్రీ మీనన్ తన్ను గౌరవించినందుకు మజీద్‌కు చేనేతవస్త్రవ్యాపారులసంఘమునకు కృతజ్ఞత తెలిపి తమ శక్తికొలదిని సింహళములోనిభారతీయులకు సేవచేయగలమన్నారు సన్మానమునకు గ్రామోద్ధరణమంత్రి శ్రీ [illegible] మీనాక్షిసుందరమ్, బ్రిటిష్ సమాచార శాఖ [illegible] బోర్రాస్, సర్ మహమ్మద్ ఉస్మాన్, [illegible] శ్రీ కట్టి కృష్ణమీనన్ ప్రభృతి ప్రముఖులు పలువురు హాజరయ్యారు

బిచ్చగాండ్రకు వసతి

మదరాసు కార్పొరేషను స్థలములందు, రోడ్లు ప్రక్కన నివసించు బిచ్చగాండ్రు కూలిజనములకు కొడంబాక్కంలోను తిండియాసుపటలో 28 ఎకరలందు ప్రత్యేక వసతులను కార్పొరేషను వారు యీ 8 లక్షల ఖర్చుచేసి, ఏర్పాటు చేస్తున్నారు జార్జి టవున్, [illegible] పండున్నవారిని [illegible] వరకే ఖాళీ చేయించి కొనివారు తిరిగి పాతిచోట్లకు వస్తున్నారని కార్పొరేషను అధికారి ఒకరు చెప్పిరి

ఆగస్టు హిందీ పరీక్షలకు దరఖాస్తుల గడువు

ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సంఘము, (విజయవాడ) పరీక్షా వ్యవస్థాపకులు చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మగారితో తెలుపుచున్నారు ఆగస్టు 26 వ తేదీన జరుగు ప్రాథమిక మధ్యమ రాష్ట్ర భాష పరీక్షలకు దరఖాస్తులు ఫీజుతో సహా జూలై 8 వ తేదీనాటికి మా కార్యాలయమునకు చేరులాగున పంపవలెను ఆతర్వాతవచ్చు దరఖాస్తులు లేటు ఫీజుతో జూలై 15 వ తేదీవరకు అంగీకరింపబడును లేటు ఫీజు ప్రతి ఒక ప్రాథమిక, మధ్యమ ధరఖాస్తునకు రు 0 4 0 చొ॥న, ప్రతి ఒక రాష్ట్రభాష దరఖాస్తునకు రు 0-8-0 చొ॥న పంపవలెను ప్రవేశిక విశారద ప్రవీణ పరీక్షలకు దరఖాస్తులు ఫీజుతో సహా జూన్ 11 వ తేదీలోగా పంపవలెను

సభలు - సమావేశములు

నూజివీడు తాలూకా గొల్లపల్లిలోని శ్రీ రకేంద్ర హరిజన బాలురవసతి గృహము జూన్ 25 తేదీన తెరవబడును ఇంగు చేరగోరు విద్యార్థులు తమ దరఖాస్తులను జూన్ 30 వ తేదీలోపుగా పంపుకోవలెను

తిరుపతి హిందూ మత పాఠశాల

ఆధ్యాత్మిక విషయబోధన కళాశాలగా మార్చే ఆలోచన

వీడ్కోలు ప్రసంగంలో దేవస్థానం కమిషనర్ ప్రకటన

తిరుపతి, జూన్ 2 హిందూమత ధర్మ సిద్ధాంతాలను బోధించేందుకు యీ సేవలిలో తిరుమలలో నడుపబడిన పాఠశాల విద్యార్థులకు, తిరుమల తిరుపతి దేవస్థానం కమిషనర్ సి అన్నారావుగారు వీడ్కోలిస్తూ, యీ పాఠశాలను ఆధ్యాత్మిక విషయాలను బోధించే కళాశాలగా మార్చే ఆలోచన జరుగుతున్నట్లు, త్వరలో నే ఒక నిర్ణయం జరుగనున్నట్లు జిల్లాడిచారు హిందూ మతం ప్రస్తుతం క్షీణదశలో ఉన్నదని యిందుకు కారణం ఆమతంలో స్వతసిద్ధమైన లోపాలుండటం కాదని, తగిన ప్రచారకులు లేకపోవుటేనని అన్నారు దేవస్థానంవారు హిందూ మతోద్ధరణకూ యీ విధంగా ప్రతి సేవలో (యిప్పటికిది మూడవ యేడు) యీ పాఠశాలలో మతి ధర్మాలను బోధించునట్లు చేయడమేగాదు, హిందూమతి పారస్వతి పునరుద్ధరణకు ప్రత్యేకం ఒక శాఖను గూడ యేర్పాటు చేసిందని, హిందూమతిమూలగ్రంథములన్నింటిని అచ్చువేయించి, సర్వత్రా ఆమతి వ్యాప్తికి దేవస్థానంవారు కృషిచేయ నిశ్చయించారని అజ్ఞానంవల్ల హిందూమతాన్ని ద్వేషించేవారిలో గూడా, యేతన్మతంపై విశ్వాసం కలుగునట్లుచేయుటే దేవస్థానంవారి సంకల్పమని అన్నారావుగారు తమ ప్రసంగంలో తెలియజేశారు

విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ అన్నారావుగారిలా అన్నారు మతివ్యాప్తి మేము చేయుచున్నకృషి ఫలితం కన్పించాలంటే, మీరంతా మతిప్రచారం విషయంలో మాతో సహకరించాలి కాబట్టి యిచ్చట మహాపండితులు, ధర్మసిద్ధాంతాలను గురించి మాకు చెప్పిన విషయాలను ఆకళింపు చేసుకోవడమే గాదు వాటిని మీరు, మీ ఆధీనమందున్న పిన్నవయస్కులకు బోధించి, మన మతప్రాశస్త్యమును వారికి తెలియజేయాలి మనమతం ప్రపంచంలో అన్ని మతాలకన్న ఉత్తమోత్తమమైనదనీ, పరమతాలయితే సహనాభావం కలిగి ఉండడమేగాక, అన్నిమతాల సారమును తనయందు యిమిడించుకొన్నట్టిదని, యీవిధంగా చూస్తే, మనమతం, విశ్వవ్యాప్తమైనట్టిదని, మీకు సమ్మతం కలిగిందనుకొంటాను ధర్మం అన్నదానిని ప్రపంచం, హిందూమతంనుండే నేర్చుకొన్నది ఇలాంటి ప్రధాన విషయాలన్నీ మీరు యితరులకు బోధిస్తూ తద్వారా మీ మతానికి, మీ జాతికి సేవచేయాలి మరొకవిషయం మనదేశంలో అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత, మొదలగువాటి గురించిగాని ఉన్నవేదాంత స్వరూపాలను గురించిగాని, శైవ, వైష్ణవ మతములను గురించిగాని మీరు తారతమ్యము పాటించకూడదు ఇవన్నీ బాహ్య స్వరూపములేగాని, హిందూమత మూలతత్వమును స్పృశించునవిగావు కనుక మనం వారిని చూడనట్టలుండాలి వీరైతే వాటిని మనస్వయించేందుకు ప్రయత్నించండి

వ్యవధి చాలా స్వల్పమాత్రమే అయినందున, యీ పాఠశాలలో, మనం అంతగా సాధించలేకపోయితిమి అయినా పున్నస్వల్ప వ్యవధిని, బాగా ఉపయోగించుకొన్నాము

ఈ పాఠశాలను, వేసవిపాఠశాలలాగా గాక, ఈ సంవత్సరంమరొకా జడిచే పాఠశాలగా చేయాలని, దానిని క్రమేణా ఆధ్యాత్మిక విషయబోధన కళాశాలగా మార్చాలని మా సంకల్పం ఈ విషయమై ఆలోచన జరుగుచున్నది త్వరలోనే శ్రీనివాసుని కృపవల్ల యీ సంకల్పం నిర్ధిష్టమగునని ఆశిస్తున్నాను ఇక అప్పుడు ప్రచారకులం లేరనే లోటం గూడ తీరగలదు"

ఈయేడు అదనంగా 46 వేల టన్నుల ధాన్యం

హైదరాబాదు సంస్థానంలో అధికాహారోత్పత్తి ఉద్యమ ఫలితం

హైదరాబాదు, జూన్ 8 సంస్థానంలో అధికాహారోత్పత్తి ఉద్యమఫలితంగా సుమారు 46 వేల టన్నుల అదనపుధాన్యం ఈయేడు పండగలదని అనుకొంటున్నారు వర్షపు రేడుదాకా అభివృద్ధి భూమి అభివృద్ధియేర్పాట్లవల్ల నయితేనేమి, మెక్కల సంరక్షణ పనాహాలవల్ల నయితేనేమి 1,76,000 టన్నుల అదనపుధాన్యం లభించగలదనికూడా భావిస్తున్నారు

సాగుబడిచేసే వ్యవసాయదార్లకు వ్యవసాయశాఖవారు కొత్తకొత్త మేలిరకం విత్తనాలను, ఎరువులను సరఫరా చేయడమేకాక, పైర్లకు తెగుళ్ళు, చీడలూ పట్టకుండా వాటిని జాగ్రత్తగా కాపాడుకొనే విషయంలోకూడా వారు సాయపడతారు

విశాఖ కలెక్టరు వద్దకు రైతులరాయబారం

విశాఖపట్నం పరిసర గ్రామాలలోని రైతులు వ్యవసాయ కూలీలు, చేనేత కార్మికులు గుమారు చేయుచుంది మే 30 వ తేదీన కలెక్టరు వద్దకు రాయబారం పంపారు భూభారమందుపారీ విధానం రద్దుకావాలని, 30 ఎకరాలకంటె యెక్కువ భూమి యేరైతుకు ఉండకూడదని దున్నే వారికే భూమిని యిప్పించాలని, బంజరు భూములను వ్యవసాయ కూలీలకు యిప్పించాలని చేనేతవారికి పూర్తి నూలు సరఫరా చేయించాలని కోరుతూ రైతుల తరఫున కె బి యస్ పద్మనాభరాజు, కె యస్ శాస్త్రి బి యస్ మల్లికార్జునరావుగారలు, కలెక్టరుకు మెమొరాండం సమర్పించారు తాము చేయగలిగినంతా చేస్తామని యితర విషయములను గురించి ప్రభుత్వానికి యీ విజ్ఞాపన పంపుతానని కలెక్టరుగారు సమాధానమిచ్చారు

నరసరావుపేట ఫిర్కా రైతు వ్యవసాయకూలీ సభ

నరసారావుపేట, మే 31 : ఈ ఫిర్కా కాంగ్రెస్ రైతుకూలీ మహాసభ నిన్నటి రోజున జొన్నలగడ్డలో శ్రీకొణుజోళ్ళసుబ్బరెడ్డి (ఎం ఎల్ ఎ)గారి అధ్యక్షతన జరిగినది సంఘ చేనేతవారు, పురవాసులు అగ్రహారపు స్వాగత పత్రము సమర్పించిన పిదప గుంటూరు జిల్లా పనకబడిన జాతుల సంఘాధ్యక్షుడు దీపిరోటిశ్వర రావుగారు సభను ప్రారంభించారు భవిష్యత్ పత్రికా సంపాదకుడు జనాబ్ షేక్ మొహిదీన్ సాహెబ్‌గారు ఆహార ధాన్యములు, వస్త్రములు మొదలగు నిత్యజీవితావసర వస్తువులపై ప్రభుత్వము కంట్రోలు చర్యమైన పద్ధతులలో జరుపవలెనన్నారు అగ్రహారులవారు తమ యువవ్యాసమందు కాంగ్రెసు ప్రభుత్వముపాదు చేసిన ప్రజాహిత కార్యక్రమములను గురించి చెప్పారు.

రాజ్యాంగ సవరణవల్ల పత్రికాస్వాతంత్ర్యనిరోధం

సంపాదక సభ ప్రత్యేక సమావేశం

దేశబంధు గుప్తగారి ప్రకటన

ఢిల్లీ, జూన్ 8 అఖిల భారత పత్రికా సంపాదక మహాసభాధ్యక్షులగు లాలా దేశబంధు గుప్తగారు యీ క్రిందిరీతిగా నొక ప్రకటన చేసిరి:

భారత రాజ్యాంగ సవరణ చట్టమును మూడవ పర్యాయము ఇండియా పార్లమెంటులో ప్రతిపాదించిన సందర్భములో ప్రధాన మంత్రి పండిత నెహ్రూగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు ఈ రాజ్యాంగ సవరణవల్ల పత్రికా స్వాతంత్ర్యము నిరోధింపబడుచున్నదని చాలామంది వాదిస్తున్నారు ఆ రీతిగా వాదించేవారు అసత్యవాదులు తాము అసత్యమును వాదించుచున్నామనే సంగతి కూడా వారికి తెలియదు ఈ రీతిగా ప్రధానమంత్రి నెహ్రూగారు అనడం చాలా శోచనీయం ఏవిధంగా ఆలోచించి చూచినప్పటికీ నెహ్రూగారు అలా అనడం కూడా అన్యాయం రాజ్యాంగ సవరణ చట్టంలోని 8(1) క్లాజును పరిశీలించి చూస్తే యీ విషయము బోధపడుతుంది ఇప్పుడు పత్రికలయెడ వర్తించేటటువంటి చట్టములన్నియు 1951 సం॥ జాతి ప్రెస్ ఎమర్జన్సీ చట్టము, పబ్లిక్ సేఫ్టీ ఆక్టులు (ప్రజా భద్రత చట్టములు) ఆయా రాష్ట్రీయ ప్రభుత్వములుగాని కేంద్ర ప్రభుత్వముగాని చేసిన చటటంటి యితర చట్టములుగాని నిరాక్షేపణగా అమలు పరచుండుండగలవు ఈ చట్టములన్నియు భారతదేశం విదేశపరిపాలన క్రింద ఉండేవప్పుడు శాసింపబడెను భారత రాజ్యాంగములోని ప్రాథమిక హక్కులకు యీ చట్టములు విరుద్ధమగుటవల్ల వెల్లనేరని వగును కాని, యిప్పుడు రాజ్యాంగ చట్టమునకు చేయబడిన సవరణమూలంగా ఆ చట్టములన్నియు చెల్లదగినవై అమలులో నుండగలవు ఆ చట్టములన్నియు పత్రికా స్వాతంత్ర్యమును అణచివేయునట్టివని దేశములోని రాజకీయ పక్షములన్నియు ఇదివరలో ఖండించియుండెను అయినప్పటికిన్ని పార్లమెంటులో యీ రాజ్యాంగ సవరణ ఆమోదింపబడినది ఈ విధముగా పత్రికా స్వాతంత్ర్యమును నిరోధించుచున్న విషయమును గూర్చి జరూరుగా చర్చించునిమిత్తమై అఖిల భారత పత్రికాసంపాదక మహాసభయొక్క ప్రత్యేక సమావేశమును జరుపవలెనని యీ సభ తాలూకు 60 మందిని విజ్ఞాపించినందున అట్టి ప్రత్యేక సమావేశమొకటి యీ జూన్ నెల మాడవ వారమునలో జరుపబడును సభ ఏ తేదీన జరుగునో ఎక్కడ జరుగునో త్వరలో నే ప్రకటింపబడును

హిందూ మహాసభ కార్యదర్శి ఖండన

బొంబాయి, జూన్ 8 ఇండియా విభజన అధికారణ దినమున్నూ, హిందూ మహాసభాధ్యక్షులైన బి డి సావర్కారుగారి 68 వ జన్మదినమున్నూ నేడగుటవల్ల ఆ సందర్భములను పురస్కరించుకొని నేడుబొంబాయిలో జరిగిన సభయందు ఆ భా. హిందూ మహాసభ కార్యదర్శియగు బి జి దేశపాండేగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు: ఇండియా రాజ్యాంగ సవరణ చట్టముద్వారా కల్పింపబడిన అధికారము దుర్వినియోగము చేయబడుచున్నది రాజోపు ఎన్నికల విషయములో కాంగ్రెసుసంస్థకు అస్థైర్యమేర్పడుచున్నది. ఆ కారణముచేతనే రాజ్యాంగ చట్టమునకు యీ సవరణను యిప్పుడు చేయడమైనది

బీహారు ఆహారి పరిస్థితి

పాట్నా, జూన్ 8: బీహారులో ఆహార పరిస్థితి క్షీణించి పోవుట జరుగుతున్నదని అయితే కష్టాలు పూర్తిగా జాటి గట్టెక్కినట్లు అప్పుడే భావించడానికి వీలులేదనీ అధికారిరీత్యా ఈ వేళ ప్రకటించబడింది అనేక ప్రాంతాలలో వర్షాలుపడి పైరులకు ఇప్పు డిప్పుడే మళ్లీ ధైర్యం కలుగుతోంది రాష్ట్రంలో మే మాసాంతానికి రేషను పొందుపడుతున్నవారి సంఖ్య 6800 కు పెరిగింది

బీహారుకు భారతప్రభుత్వం మే లో 1,07,000 టన్నుల ఆహారధాన్యాలు సప్లయి చేసింది

భారతదేశ క్షామం : అంతర్జాతీయ కర్షకసమితి సాయం

మెక్సికోసిటీ, జూన్ 2 వ్యవసాయోత్పత్తిదారుల అంతర్జాతీయ సమితి భారతదేశక్షామ నివారణార్థమై సహాయము చేయుటకు నిశ్చయించినది

1950 సం॥లో అనేక ఉత్పాతములవల్ల భారతదేశములో 40 లక్షల టన్నుల ఆహార ధాన్యముల పంట తగ్గిపోయినదనియు, ఆహార ధాన్యాలకు, ప్రత్తికి, గోగు వారకు గొప్పకొరత ఏర్పడినదనియు, భారతదేశ గ్రామీణుల సమితి ప్రతినిధులు సభలో నొక్కి వక్కాణించిరి పెంటనే ఆహార ధాన్యములను పప్పులు చేయవలెనని విజ్ఞాపించిరి

ఆయా దేశాలలోని రైతుల వద్దనుండి యీ సమితి కొంత ధాన్యమును వసూలుచేసి భారతదేశానికి స్వయంగా రవాణా చేయుటకు నిశ్చయించినది వ్యవసాయ సహకార మండలుల ద్వారా ధాన్యం వసూలు చేయడమును అయిక్యరాజ్య సమితిలో చేరిన రాజ్యాల వారు తమ శక్తికొలది ధాన్యమును పప్పులు చేయవలెనని పురికొల్పడ మగును

రెడ్డి (ఎం ఎల్ ఎ)గారి అధ్యక్షతన జరిగినది సంఘ చేనేతవారు, పురవాసులు అగ్రహారపు స్వాగత పత్రము సమర్పించిన పిదప గుంటూరు జిల్లా పనకబడిన జాతుల సంఘాధ్యక్షుడు దీపిరోటిశ్వర రావుగారు సభను ప్రారంభించారు భవిష్యత్ పత్రికా సంపాదకుడు జనాబ్ షేక్ మొహిదీన్ సాహెబ్‌గారు ఆహార ధాన్యములు, వస్త్రములు మొదలగు నిత్యజీవితావసర వస్తువులపై ప్రభుత్వము కంట్రోలు చర్యమైన పద్ధతులలో జరుపవలెనన్నారు అగ్రహారులవారు తమ యువవ్యాసమందు కాంగ్రెసు ప్రభుత్వముపాదు చేసిన ప్రజాహిత కార్యక్రమములను గురించి చెప్పారు.

నేపాల్‌లో అరాచకచర్యలు ప్రభుత్వ హెచ్చరిక

(1 వ పేజి తరువాయి)

తరఫున యీవేళ యీ విధంగాఒక ప్రకటన చేసింది —

పాతప్రభుత్వం మారిపోయి ప్రజాస్వామ్య సూత్రబద్ధంగా నూతనప్రభుత్వం ఏర్పాటు అవటంతో, దేశంలోఅభ్యుదయ నిరోధక వర్గాలకొన్ని మార్పునఆదనుగా తీసుకొని స్వప్రయోజన సిద్ధికోసం కుల జాతి రాజకీయ విభేదాలను రెచ్చగొట్టటానికి ఉపక్రమించాయి పేరాయ్‌ప్రజలకూ, గిరిజనులకూ, గూర్ఖాలకు, నీవార్లకూ ఇలా ఒకతెగకూ యింకో తెగకూమధ్య పోరుపులు పెట్టడానికి వీరు చేస్తున్న ప్రయత్నాలు ప్రభుత్వం యికనైనా మాత్రమూ సహించేదిలేదు ఏ రాజకీయ పక్షమైనా ప్రజాస్వామ్య సూత్రబద్ధంగా రాజ్యాంగ విధానంగా పనిచేసినంతకాలమే దానికి జీవించేఅర్హత వుంటుంది దేశభద్రతకు భంగకరంగా హింసానిద్వేషం చర్యలు సాగించే వర్గాలనుఅణచివేయక తప్పదు

నేపాలు ప్రభుత్వంలోని రాణా వర్గానికీ ప్రజాప్రతినిధి వర్గానికీ, ఇతర విషయాలలో ఎందులో అయినా అభిప్రాయభేదం వుంటే వుండవచ్చునాక, కాని శాంతి భద్రతల సంరక్షణ విషయంలో మాత్రం ఈ రెండు వర్గాలు పూర్తిగా ఏకాభిప్రాయం కలిగి వున్నవనీ, ఏవిధమైన అరాచక చర్యలను ప్రభుత్వం సహించబోదనీ కోక్కి చెప్పగోరుచున్నాను"

పోపల్ గంజ్‌లో జరిగిన మధ్య కర్షకుల ప్రదర్శనలను చెదరగొట్టడానికి పోలీసులు తుపాకులు కాల్చవలసి వచ్చింది ఆ సందర్భంలో 6 గురు జనులు నిహతులవటమూ, 17 మంది గాయపడటమూ జరిగింది

ఆ తర్వాత కొన్ని రోజులకు మే 26 వ తేదీన బారాంజ్‌లో అల్లరులు బయలుదేరగా మిలిటరీ మళ్లీ కాల్పులు సాగించవలసి రావటమూ, ఆ కాల్పులలో ఇద్దరు మరణించటమూ జరిగింది

పోపల్ గంజ్‌లో పరిస్థితులు చక్కబెట్టడానికి బి పి కోయిరాలాగారు, బీర్గంజ్‌లో స్థితిగతులు పరిశీలించడానికి సువర్ణ షంషేర్ గారు ఖట్మాండునుంచి ఈ వేళ బయలుదేరి వస్తున్నారు

నేపాల్ రాజ్యాంగ పరిషత్తును సమావేశపరచడానికి సన్నాహాలు

లక్నో, జూన్ 8: నేపాలులో పరిస్థితులు క్రమంగా కుదటబడుతున్నాయనీ రాజ్యాంగ పరిషత్తును సాధ్యమైనంత త్వరగా సమావేశపరచటంకోసం శాశ్వతాధికార ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదనీ నేపాలు హోంశాఖామంత్రి బి పి కోయిరాలాగారు ఈ వేళ యిక్కడ చెప్పారు విమానంమీద ఖట్మాండునుంచి నేపాల్‌గంజ్‌కు వస్తూ మన్యదేశంలో ఆయన ఇక్కడ దిగారు

శాంతి భద్రతలను స్థాపించటం, భూమి సంస్కరణలు ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టటం ప్రభుత్వానికి తక్షణ కర్తవ్యాలు అని, భూమి సంస్కరణలు ఎలాంటివి ప్రవేశపెట్టాలో నిర్ణయించేందుకు ఒకటి రెండు రోజుల్లో ఒకకమిటీ నియమింపబడుతుందనీ ఆయన వెల్లడించారు

నేపాలు మంత్రిమండలిలో చిన్న చిన్న మార్పులేవైనా జరిగితే జరుగవచ్చునుగాని పెద్దమార్పులు కుటుంబ జరగవుఅని ఆయన చెప్పారు

నేపాలులో ఒక్క రూపు పెకాయ్‌లో తప్ప యింకెక్కడా తిండికి కరువులేదనీ, రవాణా సౌకర్యాలు సరిగా లేకపోవటం వల్ల సప్లయిలు చేరవేయటం దుష్కరం అవుతున్నదనీ ఆయన అన్నారు

నేపాల్ వీరాంగనా దళం ప్రదర్శనం

ఖట్మాండు, జూన్ 8 అక్రమసంస్థగా నిషేధింపబడిన గుర్ఖాదళం కార్యదర్శి భీరమ్ షంషేర్‌ను విడిచిపెట్టవలసిందని నినాదాలు చేస్తూ ఒక 15 వేల్ల యువతి జాయకశ్వాన మహిళాంగరక్షాదళ" సభ్యులు కొందరు రాజభవనంకేసి వెళ్తుండగా, అందులో 15 మందిని పోలీసులు ఈ వేళ అరెస్టుచేశారు

జాన్‌ఫాస్టర్ డల్లెస్ లండన్‌కు రాక

జపాన్ శాంతిసంధిపై బ్రిటిష్ ప్రభుత్వంతో సంభాషణలు

లండన్, జూన్ 8: అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ప్రత్యేకప్రతినిధి జాన్ ఫాస్టర్ డెల్లెస్ జపాన్‌శాంతి సంధి ముసాయిదాపై బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపే నిమిత్తం నేడు ఇక్కడికి వచ్చారు వాతావరణ పరిస్థితి ప్రతికూలంగా ఉన్న కారణంచేత ఆయన విమానం మూడు గంటలు ఆలస్యంగా చేరినది

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంలో జపాన్ శాంతిసంధిపై చర్చలకుగాను మంగళవారంనాడు జరిగే సమావేశానికి బ్రిటిష్ స్టేట్ మంత్రి కెనత్ యంగర్ అధ్యక్షతవహిస్తారు

ఈచర్చలు గురించి జాన్ ఫాస్టర్ డల్లెస్ ఇలా చెప్పారు నాకు తెలిసినంతవరకు జపాన్ శాంతిసంధి ముసాయిదా పైమాత్రమే ఆసమావేశంలో చర్చ జరుగుతుంది ఇతర విషయాలపై చర్చ జరుగదు

ఇటీవల వాషింగ్టన్‌లో జరిగిన ఆంగ్లో అమెరికన్ రాయబారాలు కొనసాగించడానికి లండన్‌లో సమావేశం జరుగుతున్నదని తెలుస్తున్నది జాతీయవాద చైనా, పెకింగు ప్రభుత్వాల ప్రతిపత్తి నిర్ణయం జరిగేవరకు జపాన్ శాంతి సంధిలో చైనా పాల్గొనే విషయంపై నిర్ణయానికి వాయిదా వేయవచ్చు

ఇండో చైనా యుద్ధం

టాంకింగ్, జూన్ 3 నేనగి జాతివెల్లిన అదనపు ఫ్రెంచిసైన్యాలు ఈ వేళ యిన్ సువాపద్ధ పిట్టల్ల ముట్టడిలో చిక్కుకొనివున్న ఫ్రెంచిసైనికుల్ని విడిపించాయి; ముట్టడిలో చిక్కుకున్న 150 మంది సైనికుల్లోను 8 గురు చనిపోయినారు; 8 గురు గాయపడారు. మిట్టిన్ సైన్యాలకు అపారంగా నష్టం సంభవించింది.

కాశ్మీరు జాతీయమహాసభ తీర్మానాలు

(1 వ పేజీ తరువాయి)

8 వేల కర్రాలు వున్నాయి ఈ కాశ్మీర్ సమస్యాపరిష్కారం నిమిత్తం ఈ మధ్య భద్రతామండలి ఆమోదించిన తీర్మానం తమకుఎంతమాత్రమూ అంగీకార యోగ్యంగా లేదని యీ సభవారు యీ తీర్మానంలో విస్పష్టంచేశారు స్వయంనిర్ణయసూత్రానికీ, పరిష్కార తత్వానికీ యెంతోదూరం వుంది ఆ సూత్రానికి యీ పద్ధతికి అసలుపొంతన నే పొదరదు 60 లక్షలప్రజలయొక్క భాగ్యాగ్యాలకు ఒక్కవ్యక్తి ఇష్టాఇష్టాలకు బదలవలసిందికాదు అని యీ తీర్మానంలో ఉద్ఘాటించబడింది

భద్రతామండలి సభ్యులు కాశ్మీర్ సమస్యతల్లి క్రిందులుగా చూచారని యీ తీర్మానం ఆరోపిస్తున్నది ఇందుకుకారణం ప్రస్తుత ప్రపంచపరిస్థితులను పురస్కరించుకొని, వారి వారిప్రభుత్వాలు అవలంబించిన స్వార్థ విధానాలు వీరిలో గూడా పూరిగాప్రతిబింబించడమే కాశ్మీర్ సమస్య యీ తీర్మానం పేర్కొంటున్నది

రాజ్యాంగ పరిషత్తును సమావేశపరచే అధికారం సంస్థాన ప్రభుత్వానికి లేదన్న వాదాన్ని ఈ తీర్మానం ఖండించింది సంస్థాన ప్రభుత్వానికికల ఈ హక్కును నిరాకరించడంలో కాశ్మీరణం చాలా అయిపోయింది ప్రజలకు ఇంతకన్నా ఇప్పుడు వేరేమార్గం లేదు అందువల్లనే వారు ఇందుకు పనుంకట్టుకోవలసి వచ్చింది ఇప్పుడు ప్రభుత్వం ఇందుకు పూనుకుంటున్నదీ అంటే, జమ్మూ కాశ్మీర్ ప్రజల ఆకాంక్షలు నివేశాలను కృతకృత్యం చేయడానికి మాత్రమే పూనుకుంటున్నది అని ఈ తీర్మానంలో వివరించబడింది

కాశ్మీర్ రెవిన్యూమంత్రి మీర్జా అఫ్‌జాల్ బేగ్ ఈ తీర్మానాన్ని సభలో ప్రతిపాదించారు సర్దార్ బుద్ధసింగ్ బలపరిచారు ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు.

షేఖ్ అబ్దుల్లా తన అధ్యక్షోపన్యాసంలో ఆంగ్లో-అమెరికన్ తీర్మానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, దానినిగనుక ఆమోదించి నట్లయితే, కాశ్మీర్ జాతులూపాలు లేకుండా పోతుందని హెచ్చరించారు

భద్రతామండలి ఆమోదించిన ఆ తీర్మానం మన జాతీయ గౌరవానికి ప్రతికూలంగూడా అవమానకరంగా వుంది అసలు భద్రతామండలి కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి ఆ తీర్మానంలో చేసిన సూచనలన్నీ అపార్థ జ్యోతకాలుగా వున్నాయి మనమీద కొన్ని రాజ్యాలయొక్కయు, వారి బంటులయొక్కయు అధికారాన్ని నెలకొల్పగలందులకు వీలుగా ఇవి సంతరించబడినాయి ఇట్టి తీర్మానాన్ని, ఆ తీర్మానం చేసిన సూచనలను కాశ్మీర్ ప్రజలు ఎన్నడూ అంగీకరించరు అని షేఖ్ అబ్దుల్లా ఉద్ఘాటించారు

కాశ్మీర్‌లో తన ప్రభుత్వం సాధించిన విషయాలనుగూర్చిగూడా ఆయన ఈ సందర్భంలో కొంత ప్రసంగించారు పనకాశ్మీర్ కార్యక్రమాన్ని అనుసరించి భూమి సంస్కరణలు అమలుజరుపబడినాయనీ, దున్నేవాడికే భూమిపథకం చేయబడిందనీ, అందువల్ల ఉత్పత్తిగూడా అధికం అయినదనీ ఆయన వివరించారు సంస్థానంలో ఇన్ని మార్పులు తాము చేయకల్గామంటే, అందుకు కారణం ఇండియా తమకు అండగావుండటమే కారణంగా షేఖ్ అబ్దుల్లా పేర్కొన్నారు ఒక్క ఇండియాలో తప్ప మరెక్కడా మన పాఠ్యక్రమలను, స్వాతంత్ర్యాలను మనం అనుభవించగల పూర్వకాళంకల్గలదు భారతప్రజలకు మనకు భావసాదృశ్యం ఆశయ సారూప్యం ఎక్కువగావుంది పండిట్ నెహ్రూ, ఆయన అనుచరులు అండగా, భారతి ప్రజల శుభాకాంక్షలు దీవనలుగా, ఇండియాతో మనకు వుందుకొన్న సంబంధం ఫలవంతం అయినదనే నేను గట్టిగా నమ్ముతున్నాను అని ఆయన అన్నారు

ప్రభుత్వోద్యోగులలో అవినీతినిగూర్చి ప్రసంగిస్తూ, ఆ అవినీతిని రూప

'ఎన్నికల్లో కాంగ్రెసుకు పెద్ద మెజారిటీ తథ్యం'

బిందూగారి ప్రకటన

హైదరాబాదు, జూన్ 8 వచ్చేఎన్నికల ఫలితాలు ఎట్లా ఉంటాయని నేటి పత్రికా సమావేశంలో ఎవరో అడిగ్గా, బిందూగారు ఇలా చెప్పారు

"కమ్యూనిస్టులూ, కమ్యూనలిస్టులూ ఒకే చేళ కొంతమంది స్వతంత్ర అభ్యర్థులను నిలబెట్టి వారి విజయంకోసం పాటుపడితే పడవచ్చుగాని, సంస్థానంలో బాగా నిలదొక్కుకొని తక్కటి పంథాలో పయ్యంగా నడపబడుతూ వస్తున్న కాంగ్రెసు తప్పకుండా గొప్ప మెజారిటీ సంపాదిస్తుం దనడంలో నాకేలాటి సంశయమూ లేదు"

బిమ్మట తెలంగాణాలో వినోబాభావే గారి కాలినడక పర్యటన ప్రస్తావం వచ్చింది వినోబాభావేగారు ఈ పర్యటన మూలంగా ఆ ప్రాంతపుప్రజల్లో అమోఘమైన స్థైర్యవిశ్వాసాలు నెలకొల్పారని బిందూగారన్నారు

EDUCATIONAL

చింతక్రింది కనకయ్య హైస్కూలు, మంగళగిరి

చింతక్రింది కనకయ్య హైస్కూలు, (మంగళగిరి) 18-6-51-వ తేదీన తిరిగి తెరవబడును లెక్కలకు, సైన్సుకు, సోషల్ స్టడీస్‌కు ఒక్కొక్క బి ఇడి, సెకండరీ గ్రేడు టీచర్లు యిద్దరు, తెలుగు పండితులు యిద్దరు (1 సీనియరు, 1 జూనియరు), సంస్కృతి పండితుడు ఒక్కరు, వైయంపీ, ఏ క్లిల్లు టీచర్లు యిద్దరు, డ్రాయింగు టీచరు ఒకరు, వడ్రంగం టీచరు ఒక్కరు కావలయును యోగ్యత, వయసు, కులము పూర్వానుభవము వగైరా వివరములతో దరఖాస్తులు 10-6-51-వ తేదీ వరకు పంపుకొనవచ్చును లోకల్ బోర్డు స్కూలులో జీతము, గవర్నమెంటు రేట్లప్రకారము కరువుబత్తెము యివ్వబడును

తాడేపల్లి శ్రీకంతము,
51 5 51 బి ఏ, ఎల్ ఎల్ బి
కార్యదర్శి & కరస్పాండెంటు,
కనకయ్య హైస్కూలు, మంగళగిరి

టెండరు నోటీసు

సాలూరు మునిసిపాలిటి, సాలూరు

దీగువ వాటిని 1951-52 సంవత్సరానికి సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 11-6-51 సాయి 4 గం ల వరకు దిగువ సంతకం దారు దేగాని వారి డిప్యూటిచేగాని తీసుకొనబడును.

(1) క్రూడ్ ఆయిల్ గాని రైట్ డీసెల్ ఆయిల్ గాని (2) సాఫ్ట్ కోక్ (3) కైరు, ట్యూబులు (4) 1951-52 సంవత్సరపు ప్రింటింగు (5) కిరోసిన్ నూనె (6) ఆముదం, జనపనార (7) కన్సర్వెన్సీ బండ్లకు ఎద్దుల సప్లయి (8) లేకు కొయ్య అలమరాలు, పీజిక్ హాల్ అలమరాలు, ఆఫీసు టేబిల్సు

దరఖాస్తు మీద దిగువ సంతకం దారునుండి టెండరు నోటీసు కాపీ పొందవచ్చును

(సం) కే శామ్యుల్,
స్పెషల్ ఆఫీసరు

సదరన్ రైల్వే.

1948 ఆక్టు VI వల్ల సవరణచేయబడిన సెక్షన్ 80 (ఏ) సి ఎ కోడ్ ఆఫ్ 1908 క్రింద దావాలకు నోటీసులు గురించిన్ని, ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77,140 సెక్షన్ల క్రింద క్లెయిముల నోటీసులు గురించిన్ని

ఇందుమూలముగా తెలియజేయునది

యేమనగా 1951 ఏప్రిల్ 14 వ తేదీ నుండి పాత ఎస్ ఐ ఎం ఎస్ ఎం ఎం ఎస్ రైల్వేలు, సదరన్ రైల్వే పేరుతో ఒకటిగా కలిపివేయబడిన కారణమున, యిందుమూలమున తెలియపరచునదేమనగా, 1948 ఆక్టు VI వల్ల సవరణ కాబడిన సెక్షన్ 80 (ఏ) సి పి, కోడ్ ఆఫ్ 1908 క్రింద, సదరన్ రైల్వేఅడ్మిని స్ట్రేషన్ తరపున ఇండియా యూనియన్ మీద దాఖలు చేయవలసిన దావాల నోటీసులు, మద్రాసులోని సదరన్ రైల్వే, జనరల్ మేనేజరుకు పర్యవేయవలెను

పాత ఎస్ ఐ ఎం ఎస్ ఎం ఎం ఎస్ రైల్వేలకు సంబంధించిగాని క్రొత్త సదరన్ రైల్వేకు సంబంధించిగాని ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77,140 సెక్షన్ల క్రింద క్లెయిముల నోటీసులు, మద్రాసులోని సదరన్ రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజరుకు పర్యవేయవలెను

పాత ఎస్ ఐ రైల్వే మీది స్టేషనులకు బుకింగు చేయబడిన కక్షైక్ మెంట్లుగురించిన క్లెయిముల మాత్రము తిరుచినాపల్లిలోని చీఫ్ కమర్షియల్ మేనేజరు ఆఫీసులో పరిష్కరింపబడుచుండును గావున, పాత ఎస్ ఐ రైల్వేమీది స్టేషనులకు బుకింగు చేయబడిన కక్షైక్ మెంట్లకు సంబంధించి యుండు, క్లెయిముల సందర్భములో ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77,140 సెక్షన్ల క్రింద క్లెయిముల నోటీసులున్ను, అందుకు సంబంధించిన ఉత్తరి ప్రత్యుత్తరములున్ను తిరుచినాపల్లిలోని సదరన్ రైల్వే, చీఫ్ కమర్షియల్ మేనేజరు అడ్రెసుకు పంపవలసినదిగా కోరడమైనది

జనరల్ మేనేజరు

మదనకామేశ్వర లేహ్యం

ఇది మేహములు విక్కాక విస్తరువ కష్టసాధ్యము, అతిమూత్రము మొదలగువాటిని అరికట్టి మంచి బలమును వీర్యపుష్టత్వమును కలిగించుటలో అద్భుతమైనది 3 డబ్బీలు దాటును 20 తులముల డబ్బీ రు 2 పోస్టేజి ప్రత్యేకము.

బి సి ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేదషాపులు, పెద్దేపల్లి, (కెల్లూరుజిల్లా)

క్రీడారంగం:

పంజాబ్‌జట్టు ఓటమి

బెంగుళూరు, జూన్ 8: నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన ఎగ్జిబిషన్ హాకీ ఆటలో సర్వీసెస్‌జట్టు సేమవల్ హాకీ ఛాంపియన్సు పంజాబ్ జట్టును ఓడించారు సర్వీసెస్ జట్టు రెండుగోల్సు, పంజాబ్‌జట్టు ఒక గోలు చేశారు

సర్వీసెస్ లెఫ్టినెంట్ మాన్యూల్ విశేషమైన సామర్థ్యం ప్రదర్శించాడు

పంజాబ్‌జట్టు నేటిరాత్రి ఇక్కడినుండి మద్రాసుకు బయలుదేరారు వారు మద్రాసు నుండి రేపు గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో పంజాబ్ వెళ్లుతారు

ఫ్రెంచి టెన్నిస్ ఛాంపియన్‌షిప్

పారిస్, జూన్ 8 ఫ్రెంచిలాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు మెన్స్ సింగిల్స్ ఫైనల్‌లో జారోస్లావ్ డ్రాబ్లీ ఈ రోజున 6-8, 6-3, 6-3 స్కోరుతో ఎరిక్ స్టర్గెస్‌ను ఓడించారు

వుమన్స్ సింగిల్, ఫైనల్‌లో షర్లీఫై 6-3, 8 6, 6 3 స్కోరుతో డోరిస్ హార్ట్‌ను ఓడించారు ఈ ఇరువురు అమెరికన్ మహిళలే

సిటీ ఇన్విటేషన్ ఫుట్‌బాల్

మద్రాసు, జూన్ 4 సోషల్ సర్విస్ సొసైటీ యూజమాన్యంక్రింద జరుగుతున్న అయిదవ ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గత సాయంకాలం బి అండ్ సి మిల్సు జట్టు 4 2 స్కోరుతో మూర్ లైట్ లెదర్ వర్క్సు జట్టును, కోలా ఫిబర్ గ్రేస్సు జట్టు 2-1 స్కోరుతో శివాజీ మెమోరియల్ క్లబ్ జట్టును ఓడించారు

రేడియో

జూన్ 6 బుధవారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా॥ 7 15 మద్రాసు (బి) వరకు 7 30 మద్రాసు వరకు 8 మ ది 8 15 వరకు ఆ గ్లమున వా

మ 1 మద్రాసు (బి) వరకు 1-30 ఆంగ్లమున వా 1 40హిందీలో వా 1 50 నుం ది 2 వరకు తెలుగున వా 4 నుండి 4 30 వరకు చిత్రవాణి (బి) గృహప్రవేశగుణము దరిద్రత జీలగుర్రం లైలామజ్నూ విరోషి డోత్రివయ్యా దర్ దోరాయి గృహిని

సా 5 30 దళిత శ్రీరామమూర్తి-వీణ 6 ఆంగ్లమున వా॥ 6 10 సాంకేతప్రకటనలు వాతావరణం 6 20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామసుల కార్యక్రమం మద్రాసు (బి) వరకు 7 తెలుగున వా॥ 7-15 గ్రామసుల కార్యక్రమము-మద్రాసు (బి)వరకు 7-30 వ గీత శకణ 7-45 పుస్తక పరిచయము-ఎస్ వి ఆర్ కృష్ణమాచార్య 8 దాసరి కృష్ణమూర్తి 8-20 దళిత శ్రీరామమూర్తి-వీణ. 8 40 దాసరి కృష్ణమూర్తి 9 ఆ గ్లమున వా॥ 9-15 శ్రోతలకోరిన పాటలు (బి) 9 30 ముగి పు

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతం 7-15 తమిళమున వా॥ 7-30కవాసి గజేళ్-వీణ 8 నుండి 8-15 వరకు ఆ గ్లమున వా

మ 12 30 ఎస్ కల్యాణ-వయోలిన్ 1 మహిళా మండలి (తమిళము) 1 30 ఆ గ్లమున వా॥ 1 40 హిందీలో వా 1-50 సిద్ధాంతసంగీతం (బి) 2 తమిళమున వా॥ 2-10 హిందీపాఠం (తమిళము) 2-30 నుండి 2 45 వరకు గానమంజరి (బి) 4 మద్రాసు (బి) వరకు 4 30 నుండి 5 వరకు పాశ్చాత్యవ గీత (బి)

సా 5 30 ఎ లక్ష్మీపరమ-సితార్ 6 ఆంగ్లమున వా 6-10 సాంకేతప్రకటనలు, వాతావరణం వాణిజ్య వా॥ (ఆ గ్లమున) 6-20 జానమ్మ రేడియో 7 తిరైగానం (బి) 7-15 తమిళమున వా॥ 7-30 ఆంధ్రవమేళన 7-45 తమిళమున ప్రవ గమ 8 టి ఎస్. విజయలక్ష్మి 8-30 నాగర్‌కోయిల్ ఎస్ హరిహరన్ 9 ఆంగ్లమున వా 9-15 ఆంగ్లమున ప్రవ గమ (సూ ఆ) 9-30 మద్రాసు (బి) వరకు 10 30 ముగి పు.

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వా 7 15 మునిరి సుబ్రమణ్యయ్యర్ (బి) 7-30 నుండి 8 15 వరకు మద్రాసు (ఎ) వరకు.

మ 12 కార్మికుల కార్యక్రమ 12-30 మద్రాసు(ఎ) వరకు 1 గీతమాలిక (బి) 1-30 మద్రాసు (ఎ) వరకు 1 40 సిద్ధాంత గీతం (బి) లక్ష్మీవిజయం జానకి దరి వసిలా అడ్డి 1-50 తెలుగున వా 2 గోబువాద్యము-నిలయవిద్వాంసులు 2-10 హిందీపాఠం 2-30 నుండి 2 45 వరకు మద్రాసు (ఎ) వరకు 4 టి వలమ్మాళ్ 4 30 నుండి 5 వరకు మద్రాసు (ఎ) వరకు

సా 5-30 మద్రాసు (ఎ) వరకు 6-20 సాయం సంగీత (బి) 6-30 గ్రామసుల కార్యక్రమ కలరా ప్రభుత్వ ఆరోగ్యశాఖవారి ప్రసంగము పదవ్వదిన్న-జానపద గేయము విశేషాలేమిటి: ప్రకటనలు తరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామసుల కార్యక్రమం పార్వతీకవన్ను (నన్నెచోడుడు) పురాణకాలక్షేపము-నే లక్ష్మీకాంతం 7-30 మద్రాసు (ఎ) వరకు 7-45 గ్రామవాసము, వాసనలము ప్రవ గమ కె కృష్ణమూర్తి 8 దాసానుదాసులు-నాటక 8 30 మ ది మద్రాసు (ఎ) వరకు 9-30 పి ఆర్ ర గనాథన్-వేణువు 10 శాస్త్రీయ గీతము (బి) పాంత్రి అలిక అంబేలుమ గాన్ శ్రీ సుబ్బయ్య ఎమ్ ఎస్ వసంతకుమారి అలిక పై కట్రామ్-వీణ గాత్రము 10-30 ముగి పు.

హైద్రాబాద్

ఉ 7 తెలుగున వా 7-15 నేటి కార్యక్రమ సమీక్ష (హిందీలో) 7-20 వాగీశ్వరి నారాయణ్ 7-50 తమలమ్మాళ్ 8 ఆంగమున వా 8 15 శాస్త్రీయసంగీతము 8-45 మజ్ గీత్-కైసర్ అబ్దిన్ 9 మ ది 9-15 వరకు ఉర్దూలో వా॥

మ 12 30 తంబ్ మహమూద్ ముజాహిద్ నియాజీ (బి) 12 50 మహారాష్ట్రిమున వా॥ 1 ఎఆర్ (బి) 1-10 సంగీతమద (బి) 1 30 ఆంగమున వా॥ 1-40 వాద్య వ గీతము (బి) 1-50 నుం ది 2వరకుతెలుగున వా

సా 5 30 ఆనో బచ్చో-పిల్లల కార్యక్రమము 6-0 ఆ గ మున వా 6 10 సాంకేతప్రకటనలు 6 20 శాస్త్రీయ సమీపసంగీతము 6 45 గ్రామసుమ 7 తెలుగునవా॥ 7 15 గ్రామసుమ 7-45 కన్నడమున వా 8 ఉర్దూలో వా 8-15 హైదరాబాద్ ఉడి-ప్రసంగము 8 30 ఆ గ్లమున కార్యక్రమము 8-40 భాగ్ హుమ్ 9 ఆంగ్లమున వా 9-15 హిందీలో వా 9-30 మీరుకోరిన పాటలు 10 15 ముగింపు

మదరాసు ధరలు

మదరాసు జూన్ 4

బంగారు వెండి నేటి మధ్యాహ్న 1 గం ఉన్న వరకున 1 కిలోద్వరుశాస్త్రపేల్చుటాక్సుతోసహా రు 80 6 0
పెట్టా బంగారు తులం 117 2 0 మూడు బంగారు 115 10 0 పీసువెండి తులం 100 8 (రెడి) 205 0 0 వెండి తులం 1 8 2 1 6

వేరుశనగ (531 పౌ 1 8 ఎక్సుకోసా గిడ గులు మెషీన్ పేల్చుటాక్సుతో సహా) కొనది
కొరమాండల్ 227-0-0 వా
కదిరి రు 235 0 0
వేరుశనగసూనె ఎక్సుపెలర్ బిలో 3%
బామినర్ (500 పౌ) రు 458-0 0
పత్తి కాయ నూనె (37½ పౌనుల గల డబ్బా) ఒకటికి
కిల్లాలా రు 39 12 9
కాలికట్ రు 39-8-9

ఆముదం

500 పౌనుల గల బారున ఒకటికి
తిరువళ్లూరు రు 530 0 0
కర్నూలావోలీ రు. 540 0 0

పండ్ల ధరలు

బంగినపల్లి రు 99-8-9

మీ కర్తవ్యమును నిర్వర్తించండి

కాశ్మీరీలకు పండితనెహ్రూ ఉద్బోధ

శ్రీనగర్, జూన్ 8 'ప్రతివారు తమ ధర్మమును నిర్వర్తించేయెడల ప్రపంచ సమస్యలు సులభముగా పరిష్కారమవును ఈ కారణముచేత మీ ధర్మమును మీరు నిర్వర్తించండి అని ప్రధాని పండితనెహ్రూ కార్మికులను నుద్బోధించారు

ప్రపంచంలో ప్రస్తుత సమయాన కాశ్మీరు సమస్య గొప్ప సమస్యయని అందరిదృష్టీ కాశ్మీరుపైనే యున్నదని, కనుక కాశ్మీరీలు తమ దేశమును బలపరుచియు, దాని గౌరవ ప్రతిపత్తులను హెచ్చించియు కృతకృత్యులు కావలెనని జమ్మూ, కాశ్మీరు సేనయందలి 12 గురు ఆఫీసర్లకు కమిషన్లు ప్రసాదించుచు భారతప్రధాని చెప్పెను

కాశ్మీరుతో సంబంధము కలవారందరు అనేక బాధ్యతలను నిర్వర్తింపవలసి యున్నదని పండితుడు చెప్పుచు 'దేశమును, దేశగౌరవమును రక్షించుట మీ కర్తవ్యము ఈ బాధ్యత యితరులకంటె మీకులపై యెక్కువగా నున్నది' అని చెప్పారు ప్రపంచ దృష్టులన్నియు కాశ్మీరుపై యుండుటచేత కాశ్మీరీలు యెక్కువ జాగరూకులై యుండవలెనని ఆయన ఉద్బోధించెను 'కాశ్మీరు యోగక్షేమముల విషయమై నాకు విశేషమైన శ్రద్ధకలదు కాశ్మీరుకు సేవచేయుట నాకు గర్వకారణముగా నున్నది ఇట్టిసేవ ఇతరులకుగూడ గర్వకారణము కావలెను మీరందరు ఈ దేశమునకు చెందినవారు దేశము అభివృద్ధియగు కొలది మీరు దాని సంపదలో పాలుపంచుకొనెదరు" అని పండితి నెహ్రూగారు చెప్పారు

కాశ్మీరు యోగక్షేమముల విషయమై పండిత నెహ్రూ శ్రద్ధవహించుచున్నందుకు షేక్ మహమ్మద్ అబ్దుల్లాగారు పండితునికి కృతజ్ఞత చెల్లించి యువరాజు కరణ్ సింగు సైన్యమునకు రెండుజతల వెండి బాకాలను బహూకరించిరి

కాశ్మీర సందర్శి భారత సేనాపతి మేజర్ జనరల్ మహదేవ్ సింగుగారు సైన్యమునందలి అఫీసర్లను ఉద్దేశించి ప్రసంగించుచు రాజకీయములలో వారు పాల్గొనరాదని, ఆత్మనిగ్రహమును అలవరుచుకొనవలెనని ఉద్బోధించిరి అవరణమాలకంగా సత్ ప్రవర్తనలో సైనికులకు మార్గదర్శకులు కావలెనని ఉద్బోధించిరి

నెహ్రూకు స్వాగతము

భారత ప్రభుత్వ మంత్రులగు శ్రీప్రకాశ్, దివాకర్, మహావీరత్యాగిగారలతో మహాప్రధాని పండిత నెహ్రూగారు నేటి ఉదయము 9 గంటలకు విమానములో యిచ్చటికి వచ్చిరి యువరాజు కరణ్ సింగు, షేక్ మహమ్మద్ అబ్దుల్లా, మేజర్ జనరల్ మహదేవసింగు, కాశ్మీరు మంత్రులు విమానాశ్రయములో వారికి స్వాగతి మొసంగి, పుష్పమాలలు వేసిరి భారతి సైనికుల అభివందనములు గైకొన్నతరువాత పండిత నెహ్రూగారిని విమానాశ్రయమువద్ద మహావేళపై యున్న జాతీయసభ ప్రతినిధులకు పరిచయము చేసిరి

కాశ్మీర్‌లో పత్రికా నిర్వహణకు ప్రమాణాలు

త్వరలో అధికార నిర్వచనం: షేక్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్, జూన్ 2 సంస్థానంలో ప్రకటింపబడే అన్ని పత్రికలకూ కొన్ని ప్రమాణాలను నిర్ణయిస్తూ త్వరలోనే కాశ్మీరు ప్రభుత్వం ఒక చట్టం చేయబోతున్నదని ప్రధాని షేక్ అబ్దుల్లాగారు నేడిక్కడ విల్లడించారు సంపాదకులకు ఉండదగిన యోగ్యతలనుకూడా నిర్ణయిస్తారని చెప్పారు.

అఖిల జమ్మూ-కాశ్మీరు జాతీయ మహాసభ సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అబ్దుల్లాగారు ఇంకా ఇలా గన్నారు "ఇంతవరకూ ఇక్కడి పత్రికలకూ, సభావేదికలకూ ఏలాటి నియమ నిర్బంధాలు లేవు కాని, పత్రికలనే పేరుతో భాధ్యతా రహితమైన కొనిశాలు ప్రచార మవుతూ వుండడం, ప్రభుత్వం సహించ జాలదు ముఖ్యంగాకొందరు కొందరిని దుర్బిది దుమ్మెత్తి పొయ్యడానికే చాలా పత్రికలు ఇప్పుడు సంస్థానంలో పని కట్టుకొని పాటుపడుతున్నాయి సరకాలానికి వెలువడేది చాలా అరదు ఇక వాటి సంపాదకులా? రెండవ తిరగలైనా గడచి గట్టెక్కి వుంటారో లేదో సందేహమే"

ప్రస్తుతం ప్రతిపత్రికా కొత్తగా వెలువడబోయే ముందు వెయ్యి రూపాయలు డిపాజిట్టు కట్టాలి

ఢిల్లీ మార్కెట్ ధరలు

బన్సీధర్ కురియా మిల్, సుగంధద్రవ్యముల కమిషన్ ఏజెంట్లు గడోడియా మార్కెట్టు, ఢిల్లీ

ఢిల్లీ జూన్ 4: 84½ పౌనుల మణుగు 1 8 దరలు

మిరియాలు రు	550 0 0
లవంగాలు	292-0-0
దాల్చినచెక్క "	145 0 0
గోతి	171-0 0
ఏలకులు మలాకీ	182 185
దక్కన్	28 34
పసుపు-పేనా గ	95-0-0
పీ హాంగ్	93 94
మ గుళాకు	118 0-0
హన్సా	87 88
పసుపు-నా గ్రీ	45 0-0
ఈరోడ్	44 48
" విజామాబాద్ "	42-0-0
" దుగిరాల	43 8-0
గత్తా	35
కడోరి	75 0 0
కొబ్బరి తిప్పాకు	99 106
వగుపిప్పయ్య	46 0 0
పెరవకాయలు	80 95
శెట్టిలంకర	60 85
ధనియాలు చిన్నవి పెద్ద	180 85
అజ్వాన్	92
మాల్వా	35 0-0
" కర్నూలు	45 48
" పోన్	55 64
మెతులు "	28 29
మామిడిపరుగు "	35 60
మెహనదీ పూల్ మార్కు రు	38 0-0
బాద "	152 0-0
కిసిమిస్	115
జీడిపప్పు "	180-0-0

రాష్ట్రవార్తలు

విజయనగరం

గత 16 వ తేదీన యీ పట్టణ పాపు సుమస్తాల సంఘ సప్తమ వార్షికోత్సవము జరిగింది సభకు న్యాయవాది దేవులపల్లి గణపతిరావుగారు అధ్యక్షత వహించారు అనకాపల్లి పాపు సుమస్తా సంఘ సభ్యులుకూడా భక్తి పచ్చిరి అనంతరము క్రొత్త కార్యవర్గమునకు జె యల్ నరసింహంగారిని అధ్యక్షులుగా కె నరసింగరావుగారు ఉపాధ్యక్షులుగను బి యస్ రామారావుగారిని కార్యదర్శిగను పి సి హెచ్ కామేశ్వరరావు వి సాంబమూర్తిగారలను సహాయ కార్యదర్శులుగను ఎన్నుకోబడమైనది సభా ప్రారంభమున అల్పాహారవిందు జరిగినది అధ్యక్షుని ప్రెసిడెంటుగారి వుపన్యాసముతో సభ ముగిసినది

సామర్లకోట

మే 27 వ తేదీన సరస్వతీ సమాజంవారి అధ్వర్యాన రాం పాగారి అధ్యక్షతన వీరేశలింగ జయంతి జరుపబడింది అవధాన వెంకటపర్వుగారు రచించిన వీరేశలింగ గీతంతో సభ ప్రారంభమయింది అధ్యక్షుల పరిచయానంతరం సలాది వెంకటస్వామిగారు వీరేశలింగంగారి జీవితంలోని కొన్ని అమూల్య సంఘటనలను వివరించారు

తరువాత పేరూరి సత్యమూర్తి డి వి యస్ శర్మగారు వీరేశలింగంగారి గొప్పతనాన్ని గురించి మాట్లాడారు

సభానంతరం జి వి కృష్ణారావుగారు వ్రాసిన "ప్రేంచి కామెడీ" ప్రదర్శింపబడింది చిత్రప్రభాకరం, భాస్కరం, శాంతం యిందులో పాత్రలు నిర్వహించారు

పత్తికొండ

ఈ తాలూకాలోని గ్రామనౌకరీ యీనాందార్ల మహాసభ పుప్పర పల్లెలో ఇటవల జరిగింది సభకు దత్తోపురం సుబ్బరాయుడుగారు అధ్యక్షత వహించారు ఆంధ్ర రాష్ట్ర గ్రామ నౌకరీ యీనాందార్ల సంఘ అధ్యక్షుడు జి. వి సంజీవాచార్యులు గారు సభను ప్రారంభించారు కొదరబాదర సుబ్బరాయుడుగారు దైవప్రార్థనలు చేశారు లోగడ యీనామములకు సంబంధించిన విక్రయదాన పత్రములను నిషేధించమనీ, భటవర్తి యీనాములు అనుభవించే వారికి హోమ్ గార్డు తర్ఫీదు యిప్పించమనీ, నౌకరీ యీనాముల విషయములో బోర్డులచేత ఎట్టి వుత్తరువులూ వేయించరాదనీ, నౌకరీ యీనాంభూమి వున్నవారు ఆ గ్రామములోనే కాని యితర గ్రామముల కౌపురముంగుటకు వీలులేకుంగునట్లు చేయమనీ ప్రభుత్వాన్ని కోరుతూ కొన్ని తీర్మానాలు చేశారు

జగ్గయ్యపేట

ఇచ్చట జరిగిన సామ్రాజ్య పట్టాభిషేకమునకు ఖర్చులకుగాను శంభుని అనంతరామయ్యగారికి ఆలపాటి సీతారత్నమ్మగారు వెయ్యి రూపాయలు విరాళ మిచ్చివున్నారు

అనపర్తి

స్థానిక ఐ యల్ టి డి కంపెనీ మేనేజరు జి కొల్లూరుగారు కాజమండ్రికి బదిలీ అయిన సందర్భంలో కంపెని పనివారలు అయనకు వీడ్కోలు విందుచేశారు జి ఎ గాల్బెర్గ్ గారు సభకధ్యక్షత వహించారు కాకా రామకృష్ణ రావుగారు వీడ్కోలు పత్రం చదివారు యస్ మస్తాన్‌రావు, రామారావు, ఎ శరణ్యాచార్యులు గారలు కొల్లూరుగారి సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు శ్రీ హరనాథ్ కళాకేంద్రము వారిచే భరతనాట్య ప్రదర్శనము జరుప బడినది

కొత్తపల్లి

శ్రీ ముక్తేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవము అయిదు రోజులపాటు ఊరేగింపులు శివపురాణములు హరికథలు మొదలగు కార్యక్రమాలతో వైభవంగా జరిగినది

పిఠాపురం

ఇచ్చటికి 8 మైళ్ళలోవున్న గొరసగ్రామములో గత 28 వ తేదీనుంతుల అప్పారావుగారి అధ్యక్షతను కల్లుగీత గీయువారిఎథ జరిగింది ప్రభుత్వము మద్యకృత్తి చూపక నే మద్యనిషేధము అమలుజరిపినందువల్ల కల్లుగీత గీయువారికి కలిగిన నష్టములను గూర్చి ఆర్ బి పెండ్యాలగారు వుపన్యసించారు

విశాఖపట్నం

ఈజిల్లా ఉపాధ్యాయ సంఘంవారుస్థానిక మునిసిపల్ హైస్కూలులో నిర్వహిస్తున్న పౌరత్వ శిక్షణ శిబిరంలో గత 22 వ ప్రేక్షకదినోత్సవం జరిగింది నాటి కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి జి కామేశంగారు అధ్యక్షత వహించారు చూడవచ్చినవారికి సందర్శన పౌరత్వ శిక్షణకు సంబంధించినఅన్ని విషయాలు ప్రదర్శించారు తరువాత జరిగిన సభలో ఎం బి కొండలరావుగారు సభికులకు స్వాగతం చెప్పారు జిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు ఎ ఎల్ నారాయణరావుగారు పౌరత్వశిక్షణ నిస్తున్న డి వి ఎస్ నారాయణమూర్తిగారు నివేదికలు చదివారు శిక్షణ పొందుతున్నవారు వినోద ప్రదర్శనాలు గావించారు 28 తో శిక్షణ తిరగతులు పరిసమాప్తమైనాయి,

నందిగామ

పశ్చిమజిల్లా ప్రజాపార్టీ సమావేశకర్త లింగం నేని పెదకుటుంబరావు, నిన్నపనేని వెంకటసుబ్బయ్య, అడుసుమిల్లి సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి విశ్వనాధంగార్లు ఈతేలూ కొ గ్రామాలలో గత 28 నుండి 25 వరకు పర్యటించారు. పలు బోట్ల సభలు జరిపి, ప్రజాపార్టీ ఆశయాలను వివరించారు

బరంపురం

గత 27 వ తేదీ సాయంకాలం మ్యునిసిపల్ హాలులో గంజాంజిల్లా కలెక్టర్ శ్రీ జి సి ఎల్ జానీజాగారి అధ్యక్షతక్రింద వచ్చే వనమహోత్సవ ఏర్పాట్ల సందర్భంలో సభ జరిగింది ప్రజలు, పత్రికాధిపతులు ప్రభుత్వ శాఖాధికారులు, విద్యాసంఘము, ముఖ్యంగా విద్యార్థులు, యీ వనమహోత్సవంలో పాల్గొనాని, దీనిని విజయవంతంగా చేయవలసిన దని అధ్యక్షులు హెచ్చరించారు ఈజిల్లాలో 1,50,000 చెట్లుపాతుటకుసిద్ధయింపబడింది

రెయిల్వేస్టేషన్ వద్ద "మోడల్ పోలీసు స్టేషన్"కు నిన్న సాయంకాలం జిల్లా కలెక్టర్ జానీజాగారు, ప్రారంభోత్సవంచేశారు

చినగంజాము

గత 28 వ సాయంకాలమున చీరాల మేజస్ట్రీటుగారు, రివిన్యూ ఇన్‌స్పెక్టరు ఫిర్కా సప్లయి ఆఫీసరు చినగంజాము కరణంగార్లు కలిసి అనుమానమనుగానున్న కొట్లలో పోదా చేయగా 18 బస్తాల లేమను విప్పించట్టు బడినవి

కర్నూలు

కర్నూలులో దేశోద్ధారక నాగేశ్వరరావు హరిజన విద్యార్థి గృహము జూన్ 12వ తేదీన తెరవబడును ఇందు చేరదలచిన బాలబాలికలు కార్యదర్శి యస్ కే లింగంగారికి వ్రాసి దరఖాస్తు ఫారములు తెప్పించుకొనవచ్చును హరిజనులేగాక సమస్త జనక బడిన జాతుల బాలబాలికలు కూడ దరఖాస్తులు పంపుకొనవచ్చును

ప్రొద్దుటూరు

గత 20 వ ప్రారంభమైన సోషలిస్టు పార్టీ నిర్మాణ కార్యక్రమం 27 తో అంతమైంది ఈ వూరిలో మహారాలీ హరిజనవాడలో ఒక బావి 4 కంపోజ్డు గుంటలు తవ్వేరు

సూర్యాపేట

తెలంగాణా నాస్తిక సంఘం తరపునవీర్పడిన కార్యకర్తల సమావేశంలో గోపరాజు రామచంద్రరావుగారు గత 27 వ ఉపన్యసిస్తూ, నిత్యజీవితంలో జరిగే ప్రతిపనీ నాస్తికతవల్లనే జరుగుతోందనీ, పదిమాటలు చెప్పటం కంటే ఒక్క మంచిపని చేయటమే నాస్తికుల ముఖ్య కర్తవ్యమనీ అన్నారు దేవుని పునికి, ప్రజాపార్టీ కాంగ్రెసు వ్యవహారాలు మొదలైన విషయాలపై 8 గంటల పాటు చర్చలు జరిగాయి "సంఘం"కు రెడ్డి పెదవెంకట రెడ్డిగారుతమ ఆదాయములో 4వ వంతు (సుమారు రు 600/-)విరాళమిచ్చారు కాసేజిగారు ఈ పర్యటనలో ప్రోగయిన రు 250/-లు విరాళాల వివరాలు చదివి వినిపించారు

త్రోవగుంట

ఈ గ్రామంలోని ఐ యల్ టి డి కార్మికకాంగ్రెస్ తృతీయ మహాసభ గత 29 వ తేదీ సాయంకాలం పడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారి అధ్యక్షతన జరిగినది దాచిన సుబ్బారావుగారు సభను ప్రారంభించారు నూతన కార్యవర్గమునకు ఆళ్ల వెంకటసుబ్బయ్య (అధ్యక్షులు) మండవ వెంకట్రాయుడు (ఉపాధ్యక్షులు) గుంటూరు గోవిందరావు (ప్రధానకార్యదర్శి) సయ్యద్ లతీఫ్ (సహాయ కార్యదర్శి) వల్లూరి కోటిలింగం (కోశాధికారి) గారలను, మరి 20 మందిని ఎన్నుకొన్నారు గోవిందరావుగారి అభివందనములతో సభ ముగిసెను

విజయవాడ

ఈపురవాస్తవ్యులు కెప్టెన్ ఎం జి రాజాగారి కుమారులు సూర్య, భాస్కరుల వివాహముల సందర్భంలో గత 29 వారి యింట గొర్తికామరాజుగారిచే ప్రమీలార్జున వారి కథా కాలక్షేపం జరిగింది సమావేశానికి పురపాలక సంఘాధ్యక్షుడు డా॥ టి వి ఎస్ చలపతిరావుగారు అధ్యక్షతవహించారు రాజాగారి తరపున స్వర్ణపతకమును చలపతిరావుగారు కథకునకు అందచేశారు కామరాజాగారి పాండిత్యమునకు హర్షించి వారికి హరికథాశిరోమణి అను బిరుదమును యిచ్చారు

వేలం నోటీసు

పోలీసు డిపార్టుమెంటు,
ఫైర్ సర్వీసెస్ బ్రాంచి

అంబ్యులెన్సులు MSC 781 - సెప్రలెట్ 1935- MSC 2567-ఫోర్డు 1938- విజయవాడలో ఫైర్ స్టేషన్ వద్ద 10—6—51 తేది ఉదయము 10 గంటలకు బహిరంగముగా వేలము లో అమ్మబడును అమ్మకము షరతులు దిగువ సంతకముదారు నుండి తెలిసికొనవచ్చును

డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసరు,
మచిలీపట్టణము.

కుటుంబౌషధములపెట్టె

తిరుచు వచ్చే సమస్త వ్యాధులకు స్వయము